


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు, గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

## ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు

- కాంగ్రెస్ అభ్యర్థులు ఫిరోజ్ ఖాన్, కోట నీలిమ

వివరాలు 4 లో...

## దాడులకు భయపడేది లేదు

- కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది
- సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి

వివరాలు 12 లో...

# జోరుగా సీపీఐ(ఎం) ప్రచారం..



- సీపీఐ(ఎం) అభ్యర్థి దశరథ్‌కు విశేష స్పందన : సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి

**నవతెలంగాణ- సిటీబ్యూరో/ముషీరాబాద్**

సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వెసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. బస్తీ వాసులు, వివిధ వర్గాల ప్రజలు, కార్మికుల నుంచి ఆయన పాదయాత్రకు మంచి స్పందన లభిస్తుంది. బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని తాళ్ళాబస్తి, చిత్రాల్ నగర్, పున్నికోట, కోదండ రెడ్డి నగర్, బాంబే బిల్డింగ్, ఎల్బీనగర్, మల్లయ్య హెూటల్, కవాడిగూడలో సీపీఐ(ఎం) అభ్యర్థి నిర్వహించిన ఇంటింటి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పుల దళాలతో ఉత్తైజంతో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎం దశరథ్‌ను గెలిపించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్రలో సీపీఐ (ఎం)కు మద్దతుగా ఆ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేష్ , ముషీరాబాద్ జోన్ కార్యవర్గ సభ్యులు పి.విమల, నాయకులు పాషా, క్రిష్ణ స్వామి, బి.వీరాచారి, భిక్షపతి, క్రిష్ణా,గరీబ్ బాయ్, హర్షద్,గారి, రమేష్, కోటేష్, వెంకటేష్, సరితా, లక్ష్మి, నాగమణి, రోజా తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.



మిగతా 2 లో

# హైదరాబాద్‌లో 20.. మేడ్చల్‌లో 64

- నామినేషన్ల ఉపసంహరణ..
- ఎన్నికల బరిలో హైదరాబాద్‌లో 312, మేడ్చల్‌లో 126 అభ్యర్థులు



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. హైదరాబాద్ జిల్లాలో 20 మంది నామినేషన్లు ఉపసంహరించుకోగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 64 మంది ఉపసంహరించుకున్నారు.

హైదరాబాద్ జిల్లాలోని 15 శాసనసభ నియోజకవర్గాలకు ఆయా నియోజ కవర్గాల్లో దాఖలైన నామినేషన్లలో 20 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహ రించుకోగా.. 312 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాలకు ఆయా నియోజ కవర్గాల్లో దాఖలైన నామినేషన్లలో 64 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహ రించుకోగా.. 126 మంది ఎన్నికల బరిలో నిలిచినటు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల వివరాలను ఇలా ఉన్నాయి**

1.మేడ్చల్ (43) నియోజకవర్గంలో మొత్తం 105 నామినేషన్లను స్వీకరించగా.. స్క్రూటినీలో 38 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 67 మిగిలాయి. ఈ 67 మంది అభ్యర్థుల్లో 45 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

2.మల్కాజిగిరి (44) అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 49 నామినేషన్లను స్వీకరించగా.. స్క్రూటినీలో 8 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 41 మిగిలాయి. ఈ 41 మంది అభ్యర్థుల్లో 8 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 33 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

3.కుత్బుల్లాపూర్ (45) అసెంబ్లీ నియోజ కవర్గంలో 32 నామినేషన్లను స్వీకరించగా.. స్క్రూటినీలో 10 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 22 మంది మిగిలారు. ఈ 22 మంది అభ్యర్థుల్లో ఏడుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

4.కూకట్‌పల్లి (46) అసెంబ్లీ నియోజ కవర్గంలో 38 నామినేషన్లను స్వీకరించగా.. స్క్రూటినీలో 12 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా.. 26 మంది మిగిలారు. ఈ 26 మంది అభ్యర్థుల్లో ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 24 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

5.ఉప్పల్ (47) అసెంబ్లీ నియోజ కవర్గంలో 37 నామినేషన్లు స్వీకరించగా.. స్క్రూట్నీలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురికాగా.. 34 మంది మిగిలారు. ఈ 34 మంది అభ్యర్థుల్లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 32 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు నాయకుల విందు..!





**నవతెలంగాణ- మేడ్చల్**

వారు ప్రభుత్వ ఉద్యోగులు. ప్రతి ఎన్నికలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే సమర్థులు. వారే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకునే ప్రజలకు, నాయకులకు మధ్య వారధిగా ఉండే వారికి ఓ అధికార పార్టీ మంత్రి విందు ఇచ్చినట్టుగా వస్తున్న వార్తలు మేడ్చల్ మండలంలో తీవ్ర కలకలం రేపాయి.

వివరాల్లోకెళ్తే.. అధికారంలో ఉన్న ఒక రాజకీయ పార్టీ నాయకుడు పీఆర్టీయూ యూనియన్ పేరుతో మాజీ ఎమ్మెల్సీ జన్మ దిన వేడుకల పేరుతో మేడ్చల్ మండలంలోని గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని కండ్ల కోయ పరిధిలో గల నిమ్మల గార్డెన్‌లో పీఆర్టీయూ అధ్యక్షుడి సమక్షంలో మేడ్చల్ మండలంలోని సుమారు 300 మంది ఉపాధ్యాయులకు విందు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఉపాధ్యాయ సంఘానికి చెందిన నేతలను తమ వైపు మళ్లించుకోవటానికి నిమ్మల గార్డెన్‌లో మంగళవారం సాయంత్రం మందు, విందు ఏర్పాటు చేసినట్టు సమాచారం.

ఓటు వేయడానికి వచ్చే వృద్ధులకు సహాయంగా కుటుంబ సభ్యులను బూత్ వరకు అనుమతిస్తారు. లోపలికి మాత్రం రానివ్వరు. ఓటు వేయడంలో

మిగతా 9 లో

## కాంగ్రెస్ హయాంలో ఏ టు జెడ్ కుంభకోణాలే

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

10 లో..

## మధుయాష్కీ ఇంట్లో అర్ధరాత్రి సోదాలు

- పోలీసు యంత్రాంగం కేసీఆర్ కింద కాదు.. ఈసీ కింద పని చేయాలి : మధు యాష్కీ

వివరాలు మెయిన్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

## ముషీరాబాద్‌లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు ముఠా జై సింహా నియోజకవర్గంలోని రామ్ నగర్ డివిజన్ లంబడి తండా, కమాన్ బస్తీ శ్రీ రామ్ నగర్, తదితర బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో గల్లీలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ వీడీసీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. ఈ పాదయాత్రలో డివిజన్ అధ్యక్షులు మోజెస్, వివేక్,



శంకర్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సీపీఐ(ఎం) ప్రచారం..

(మొదటి పేజీ తరువాయి)





### దశరథ్‌కు విశేష స్పందన : అరుణ జ్యోతి

ముషీరాబాద్‌లో సీపీఐ (ఎం) అభ్యర్థి దశరథ్‌కు ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తున్నదని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి అన్నారు. బుధవారం సీపీఐ (ఎం) అభ్యర్థి దశరథ్ ను గెలిపించాలని కోరుతూ అరుణ జ్యోతి ముషీరాబాద్ డివిజన్‌లోని వైయస్సార్ పార్క్ తదితర బస్తీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీతినిజాయితీతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ పనిచేస్తున్న దశరథ్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కరోనా విపత్కర సమయాల్లో తనవంతుగా ప్రజలకు సేవ చేసిన దశరథ్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాసమస్యలపై పోరాడే నాయకున్ని ఎన్నుకుంటే ప్రజల సంతోషంగా ఉంటారని తెలిపారు. ఈ పాద యాత్రలో పార్టీ నాయకులు శ్రీరాము లు, పద్మ ,అజయ్ బాబు, ఎండి పాషా, పుష్పలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కుట్రలు, కుతంత్రాలతో కాదు
# రాజకీయంగా ఎదుర్కోవాలి

- బీఆర్ఎస్ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తుంది
- చిక్కడపల్లి ఏసీపీ బీఆర్ఎస్ కోవర్టుగా వ్యవహరిస్తున్నారు
- ముషీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ- ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తుందని, కుట్రలు, కుతంత్రాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని దానికి చిక్కడపల్లి ఏసీబీ వత్తాసు పలుకుతున్నారని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వకుండా చిక్కడపల్లి ఏసిపి బీఆర్ఎస్ పార్టీ కోవర్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. తాను పాదయాత్రకు అనుమతికి దరఖాస్తు చేసుకొని రెండు మూడు రోజులు గడిచిన కావాలని అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసు యంత్రాంగంపై చట్టపరంగా పోరాడుతామన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామని, అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తన నామినేషన్ లో తప్పులు వెతుకుతూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నారన్నారు. నామినేషన్‌లో ఏదైనా తప్పులు ఉంటే ఎన్నికల అధికారులు చూసుకుంటారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ తన కోవర్టులతో కలిసి రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక తన అధికారులతో ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. తన కుమారులు ఎవరిపై ఆధారపడిలేరని స్వతంత్రంగా జీవిస్తున్నారని అందువలన డిపెండింగ్ కాలంను ఖాళీగా వదిలి వేశామన్నారు. రెండుసార్లు ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందానని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు రాజకీయంగా తనను ఎదుర్కొనే స్థాయి లేదన్నారు. అందువలన ఇటువంటి దొడ్డిదారి పనులు చేస్తున్నారన్నారు. తన యుద్ధం ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ తోనని వారిని రాష్ట్రం నుంచి తరిమికొడతామన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తించి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఎంపీలం పార్లమెంట్‌లో పోరాడి రాష్ట్రాన్ని సాధించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి చిట్టాల త్వరలో బయట పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ అనిల్ పాల్గొన్నారు.

## బాలల హక్కులపై చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశ్రిత రెయిన్ బో హోమ్ , నెట్‌వర్క్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ , బాల్య మిత్ర నెట్ వర్క్ , కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పలు ప్రాంతాలు, విద్యాసంస్థల్లో బాలలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాలలు బాగా చదువుకోవాలని, బడి మానేయొద్దని సూచిస్తామన్నారు. బాల కార్మిక వ్యవస్థపై, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ మోసాలు, పిల్లలపై అత్యాచారాలు, బాలల హక్కులు తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. బాలల హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. బాలల హక్కులపై చైతన్యం కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు ఉంటాయని ఆశ్రిత సంస్థ డైరెక్టర్ సిద్దలింగప్ప నాగరాజా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఎఫ్ సంస్థ నుండి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని, గత పదిహేను సంవత్సరాల నుండి అవిశ్రాంతంగా పిల్లల హక్కుల కోసం పని చేస్తున్న పలు కార్యకర్తలను నేడు సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సన్మానం పొందిన పర్వతాలు, శేఖర్, నూర్జహాన్ సంధ్య మాట్లాడుతూ ఈ సత్కారం మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా సంస్థ నుండి క్రాంతి కిరణ్ , అహారోను, శివ, సమద్, ఆశ్రయ్ బాల తేజస్సు సంస్థ నుంచి నవీన్ రాజ్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ సంతోష్ పాల్గొని కార్యకర్తలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనిత, మమత, వెంకటేష్, సందీప్, శిరీష, ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ పరిధిలోని నర్మదా నర్సింగ్ హోమ్ సమీపంలో గల మాధవరావు లైన్‌లో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్, బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. గత రెండు ఏళ్ళు గా రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కాలనీ వాసులకు నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణంతో పనుల ప్రారంభంతో ఎట్టకేలకు ఊరట లభించిందని, కాంట్రాక్టర్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల శ్రీను, ఆకుల అభిషేక్,స్థానికులు సోమిశెట్టి శ్రీనివాస్, బ్రహ్మం, రవీందర్ రెడ్డి, రమేష్, రామ్‌మోహన్, విజయ్ పాల్గొన్నారు.

## ముఠా గోపాల్ గెలుపు కోసం ఐక్యంగా పనిచేస్తాం



- బీఆర్ఎస్ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపు కోసం కార్యకర్తలమంతా ఏకమై ఐక్యంగా పనిచేస్తామని బీఆర్ఎస్ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అడిక్ మెట్ డివిజన్ లక్ష్మమ్మ పార్కు, గణేష్ నగర్, దేవి హై స్కూల్, మదర్ స్కూల్ గల్లీ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ పాదయాత్రలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, నేత శ్రీనివాస్, అస్లాం, నాగులు, టైలర్ శ్రీనివాస్, ప్రవీణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు

## అనాథాశ్రమంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

నవతెలంగాణ-ముషీరాబాద్

వీఫర్ అర్ఫన్స్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రాకేష్ చేర్యాల పిల్లలను సంతోషపెట్టడానికి ఉచితంగా మ్యాజిక్ షో ప్రదర్శించి ఆటపాటలతో వారి కానుకలను అందజేశారు. పదో తరగతి చదువుకునే వారికి రానున్న బోర్డ్ ఎగ్జామ్స్ కోసం ఆల్ ఇన్ వన్ క్వశ్చన్ బ్యాంక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లూయిస్, మౌలానా, వినీత్, సాకేత్, రూప, గౌతమ్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# మంత్రి కేటీఆర్ రోడ్ షో విజయవంతం చేయాలి

- డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్

**నవతెలంగాణ-ఓయూ**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఈ నెల 18వ తేదిన నిర్వహించే రోడ్ షో విజయవంతం చేయాలని డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సూచించారు. రోడ్ షో ఏర్పాట్లపై ఆయన బుధవారం అడ్డగుట్ట లో పర్యటించారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో పాటు నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన 18న గోషామహల్, సికింద్రాబాద్‌లలో కేటీఆర్ పర్యటించి పార్టీ విజయానికి ప్రచారం చేస్తారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజ కవర్గం పరిధిలో రెండు ప్రదేశాల్లో రోడ్ షో, సభలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుపుతున్నామని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకత్వం ఉంటేనే మేలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**నవతెలంగాణ-బేగంపేట్**

సమర్థవంతమైన నాయకత్వం ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని బీఆర్ఎస్ సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అమీర్‌పేట డివిజన్ హనుమాన్ టెంపుల్, కుమ్మరి బస్తీ, సిక్‌వాడ, హరిజన బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా హనుమాన్ దేవాలయం వద్ద ఆలయ పండితులు మంత్రికి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ప్రచారంలో మంత్రికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఇంటింటా మంగళ హారతులు పట్టి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇండ్లపై నుండి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. సిక్ వాడలో ప్రచారానికి ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిక్కులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఇటీవల నే ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అన్ని సందర్భాలలో అండగా నిలిచే శ్రీనివాస్ యాదవ్ కే తమ సంపూర్ణ మద్దతు అంటూ వాగ్దానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి కేసీఆర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కల్లబొల్లి మాటలు, ఆచరణ



సాధ్యం కాని హామీలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి గా ఉండటం మన అదష్టం అన్నారు.

సనత్ నగర్ నియోజకవర్గంలో 40 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని తెలిపారు. 2014 కు ముందు నియోజ కవర్గ పరిధిలో రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా ఎలా ఉండేది... ఇప్పుడెలా ఉంది అనేది కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు. తాను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే నాయకుడిని కాదని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని గుర్తు చేశారు. అభివృద్ధిలో సనత్ నగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సంతోష్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, బాగిందర్ సింగ్, టిల్లు, సురేందర్ సింగ్, ఆనం జీత్ కౌర్, సుమిత్, లక్ష్మణ్, లలితా చౌహాన్, హరిసింగ్, నరేందర్ రెడ్డి, శేఖర్, అనిల్, నరేష్ ఉన్నారు.

**'కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదు'**

కల్లబొల్లి మాటల కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదని, ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని



తన నివాసం వద్ద అమీర్ పేట డివిజన్ బాపూ నగర్ కు చెందిన యాదీలాల్, అంజద్, కరణ్ సింగ్, రతన్ కుమార్ ల ఆధ్వర్యంలో 15 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాడు ఏం చేయలేదని, నేడు ఎన్నికలు రావడంతో ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసే బీజేపీ కూడా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో కేంద్రమంత్రిగా ఉన్న స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బాపూనగర్ అధ్యక్షుడు హరిసింగ్ తదితరులు ఉన్నారు.

# గైనకాలజీలో లాప్రోస్కోపీ శస్త్రచికిత్స

- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ హారిక బోనం

**నవతెలంగాణ- జూబ్లీహిల్స్**



గైనకాలజీలో లాప్రోస్కోపీ శస్త్రచికిత్స అనేది కనిష్ట ఇన్వాసివ్ టెక్నిక్ అని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్, ల్యాప్ సర్జన్ డాక్టర్ హారిక బోనం తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ శస్త్రచికిత్సకు అవసరమయ్యే అత్యంత సాధారణ స్త్రీ జననేం ద్రియ సమస్యలలో వంధ్యత్వం ఒకటన్నారు. గర్భంలో ఫైబ్రాయిడ్లు, అధిక ఋతు రక్తస్రావం, అండాశయ తిత్తులు, ఎండోమెట్రియోసిస్, ఎక్టోపిక్ గర్భం, మూత్రం ఆపుకొనలేనివి తదితర ఉన్నాయన్నారు. సంప్రదాయకంగా ఈ శస్త్రచికిత్సలు పొట్టపై కోత పెట్టడం ద్వారా చేస్తారన్నారు. దీనిని లాపరోటమీ అంటారని తెలిపారు. కానీ 1900 ప్రారంభంలో లాపరోస్కోపీ (కీహోల్ సర్జరీ) ప్రారంభించినప్పటి నుంచి కనిష్ట ఇన్వాసివ్ సర్జరీలో పురోగతికి కారణమైందన్నారు. ఇది శస్త్రచికిత్సా విధానంలో అత్యంత సురక్షితమైన, సౌందర్య మార్గంగా మారిందని తెలిపారు.

లాప్రోస్కోపీ అనేది ఒక రకమైన శస్త్రచికిత్స అన్నారు. దీనిలో సర్జన్ 5 మిల్లీలీటర్ల పరిమాణంలో 2 లేదా 4 చిన్న కోతలు పెట్టిన తర్వాత సీవో2 వాయువుతో విస్తరించి, ఇతర పరికరాలతో శస్త్రచికిత్సను పూర్తి చేస్తారన్నారు. ఇది సాధారణ అనస్థీషియాలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ సమయంలో మహిళలు నిద్రలో ఉంటారన్నారు. శస్త్రచికిత్స ముగింపులో గ్యాస్ బయటకు వస్తుందన్నారు. కోతలను జిగురు లేదా ఎస్ -టీసీ హెచ్ తో మూసివేయనున్నట్టు తెలిపారు.

**లాపరోస్కోపీని ఏయే శస్త్ర చికిత్సలలో చేయవచ్చు?**

**హారిక** : ఇది వివిధ గైనకాలజికల్, సర్జికల్, యూ రాలజికల్ మొదలైన పరిస్థితులను నిర్ధారిం చడానికి లేదా చికిత్స చేయడానికి ఉపయోగించవచ్చన్నారు.

**సంప్రదాయ ఓపెన్ పద్ధతి కంటే ప్రయోజనాలు ఏమిటి?**

**హారిక** :ఈ శస్త్రచికిత్సలో మహిళలకు అనేక ప్రయో జనాలు కలవన్నారు. కాస్మోటిక్ మచ్చలు, తక్కువ రక్త నష్టం, నొప్పి తక్కువ, తొందరగా కోలుకోవడం, ఆస్పత్రిలో ఉండే సమయం తక్కువ, ఎక్కువ సంతృప్తి, హెర్నియా, కాళ్లలో రక్తం గడ్డకట్టడం, ఇన్‌ఫెక్షన్‌లు తదితర కనీస సమస్యలు మాత్రమే ఉంటాయన్నారు. ఇది సర్జన్‌కు మెరుగైన ఒపెరా-ఎన్జీ ఫీల్డ్‌ను అందిస్తుందన్నారు. ఓపెన్ సర్జరీలలో కాకుండా ఇందులో శారీరక శ్రమ తక్కువ అన్నారు.

**లాపరోస్కోపిక్ సర్జరీలో ఏమైనా ప్రతికూలతలు ఉన్నాయా?**

**హారిక** :ఊహించని ఫలితాలు లేదా అవాంఛ నీయమైన సమస్యలు ఉంటే లాపరోటమీ (ఓపెన్ సర్జరీ) అవసరం కావచ్చన్నారు. ఈ శస్త్రచికిత్సకు ముందు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఇందులో పరికరాలు, ప్రక్రియ ఖర్చు.. ఓపెన్ పద్ధతి కంటే ఎక్కువన్నారు.

**ల్యాప్రోస్కోపీ సమయంలో/ తర్వాత ఏయే సమస్యలు రావచ్చు?**

**హారిక** :అనారోగ్యంగా అనిపిస్తుందన్నారు. వాంతులు, ఇన్ఫెక్షన్, కత్తిరించిన చోట గాయాలు వంటి చిన్నచిన్న సమస్యలు వంద మందిలో ఒకరికి రావచ్చన్నారు. కానీ అవి పరిష్కారం అవుతాయన్నారు. పక్కనే ఉన్న అవయవాలకు (ప్రేగులు, మూత్రాశయం, రక్తనాళం) గాయం వంటి కొన్ని తీవ్రమైన సమస్యలు చాలా అరుదుగా వస్తాయన్నారు.

**ఎవరికి లాప్రోస్కోపీ చేయలేరు?**

**హారిక** : గ్యాస్ లేదా దీర్ఘకాలం అనస్థీషియాతో ఉండే వారికి ఈ శస్త్రచికిత్స చేయలేమన్నారు.పొత్తికడుపు పొడిగింపును తట్టుకోలేని ముఖ్యమైన కార్డియోస్పిరేటరీ సమస్యలు ఉన్న మహిళలు లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సకు సరిపడరని తెలిపారు. అయితే, మల్టీడిసిప్లినరీ బృందం నిర్ణయం తీసుకుంటుందన్నారు.



# ప్రజలకు నిరంతం అందుబాటులో ఉన్నాం..

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్

**నవతెలంగాణ-ఓయూ**

ప్రజలకు నిరంతరం తాము అందుబాటులో ఉన్నామని,. వర్షా కాలంలో సైతం ఏ ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాం గాన్ని నిరంతరం అప్రమత్తంగా ఉంచామని డిప్యూటీ స్పీకర్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజతో కలిసి బుధవారం పద్మారావు గౌడ్ విస్తతంగా పర్యటించారు. జామే ఉస్మానియా, ఈశ్వరీబాయి నగర్, ఎల్ నారాయణ నగర్, అంబర్ నగర్, బౌద్ధనగర్, సంజయ్ గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పర్యటనకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు కూడా ఆయనను అడుగడుగునా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ. గతంలో తాము చేపట్టిన వివిధ శాశ్వత చర్యల వల్ల ప్రజలు భారీ వర్షాల వల్ల ఇబ్బంది పడే పరిస్థితులు తప్పాయని, సికింద్రాబాద్ పరిధిలో పలు ప్రధాన నాలాల వెడల్పు, కల్వర్టుల పునర్నిర్మాణం వంటి పనులను చేపట్టామని తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలో కరోనా నివారణ చర్యలను నిరంతరం తీసుకొని ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు.నిరంతరం ప్రజల సమస్యలను తీర్చేందుకు సితాఫలమండిలో తమ కార్యాలయం ఏర్పాటు చేసుకొని నిజాయితీగా ప్రజలకు సేవలను అందించే సిబ్బందిని ఈ కార్యాలయంలో నియమించుకున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో నిలిచిన తమకే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ కంది శైలజ తో పాటు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సనత్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- కాంగ్రెస్ సనత్‌నగర్ అభ్యర్థి డాక్టర్ నీలిమ

**నవతెలంగాణ-బేగంపేట్**

సనత్‌నగర్ నియోజకవరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ నీలిమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటా నీలిమ మాట్లాడుతూ నగరంలో అభివద్ధి జరుగుతుంటే పద్మరావు నగర్ లో రోడ్లు, హమాలీ బస్తీ ఎందుకు అంత అధ్వానంగా ఉందని ప్రశ్నించారు. తిండికి లేని కేసీఆర్ కుటుంబానికి ఇవాళ లక్షల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఆశపడిందని, కానీ వారి ఆశలపై కేసీఆర్ నీళ్లు చల్లారన్నారు. ఉద్యోగాలు రాక యువత ఆత్మహత్యలు చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ సాధించింది ఇందుకేనా? అని ప్రశ్నించారు. సనత్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.

# నేడు బూత్ లెవెల్ స్థాయి సమావేశం

- హాజరుకానున్న కేటీఆర్

**నవతెలంగాణ-కంటోన్మెంట్**

క్లాసిక్ గార్డెన్స్ లో గురువారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ బూత్ లెవల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సమావేశానికిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ క్యాడర్ అంతా ఉదయం 8 గంటలలోపే సమావేశానికి తరలిరావాలని సూచించారు. ఈనెల 25న సీఎం కేసీఆర్ బహిరంగ సభ, 21న మంత్రి కేటీఆర్ రోడ్ షో జరుగుతాయన్నారు. క్యాడర్ అంతా తరలివచ్చి మంత్రి కేటీఆర్ రోడ్ షోతో పాటు, సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో చేరికల పరంపర కొనసాగుతోంది. పెద్ద సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నేతలు బుధవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సమక్షంలో పార్టీలు చేరారు. టీడీపీ సీనియర్ నేతలు అశోక ముదిరాజ్, గడప శ్రీనివాస్ లు పెద్ద సంఖలో సహచరులతో కలిసి బౌద్ధనగర్ లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పద్మారావు గౌడ్ సమక్ష్యంలో పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నేత కలీం ఆద్వర్యంలో స్థానిక మైనారిటీ యువజన సంఘం నేత రెహ్మాన్‌తో సహా 75 మంది నాయకులు, కార్యకర్తలు పద్మారావు గౌడ్ సమక్షంలో చేరారు.తమ విధానాల పట్ల ఆసక్తి చూపుతూ చాలా మంది బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధపడుతున్నారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు

- కాంగ్రెస్ అభ్యర్థులు ఫిరోజ్ ఖాన్, కోట నీలిమ



నవతెలంగాణ- సిటీబ్యూరో

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు సొంత లాభం కోసం ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ నాంపల్లిఅభ్యర్థి ఫిరోజ్ ఖాన్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏఐసీసీ మీడియా పరిశీలకులు షామా అహ్మద్, వచన్ కుమార్, చరణ్ యాదవ్, కోట నీలిమ తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణలో ముగ్గురు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని.. కవిత ఎపిసోడ్ తో ముగ్గురు కాంప్రమైజ్ అయ్యారని.. స్టేట్‌లో కేసీఆర్..సెంట్రల్‌లో మోడీని గెలిపించాలని ఒప్పందం అని సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌కు ఎంఐఎం బీ టీమ్.. బీజేపీకి కూడా ఎంఐఎం బీ టీమేనని ఆరోపించారు. తెలంగాణలో పుట్టిన ఎంఐఎం ఇక్కడ 10 స్థానాల్లో పోటీ చేయరు. యూపీలో 100 స్థానాల్లో పోటీ చేశారని అన్నారు. బీజేపీకి లాభం చేయాలని అలా చేస్తున్నారని అన్నారు. అసదుద్దీన్, కేసీఆర్ చెప్పిన వారికే బీజేపీ టికెట్ ఇచ్చిందని ఆరోపించారు.గోషామహల్ రాజసింగ్ మీద ఎంఐఎం ఎందుకు అభ్యర్థిని పెట్టలేదని ప్రశ్నించారు. రాజాసింగ్ దగ్గర కేసీఆర్ ఎందుకు ప్రచారం చేయరని నిలదీశారు. మొత్తం పొలిటికల్ పొలరైజ్ చేస్తూ.. ప్రజలను ఛీటింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. కవిత కేసుతో ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ని తీసేసి కిషన్ రెడ్డిని తెచ్చారన్నారు. మోడీ, కేసీఆర్, అసదుద్దీన్ ముగ్గురు పెద్ద దొంగలు అని విమర్శించారు. నాంపల్లి లో బొగస్ ఓట్లు ఉంటాయి.. రిగ్గింగ్ చేస్తారు.. కానీ బీఆర్ఎస్ బీజేపీ పక్కనే ఉంటది పట్టించుకోదన్నారు. బంగారు తెలంగాణని చిప్ప తెలంగాణ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల స్కీమ్స్ ద్వారా అప్పుల తెలంగాణ అవుతుందని అంటారు.. వాటినే ఎక్కువ చేసి మ్యానిఫెస్టో లో చెప్పారని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.

సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమా మాట్లాడుతూ బీజేపీ,బీఆర్స్ ఢిల్లీలో దోస్తి గల్లీలో కుస్తి పడుతున్నారనీ, ఇరువురి మధ్య జరిగిన డీలింగ్ ప్రజలకు తెలియాలనారు. సనత్ నగర్‌లో నేను ప్రచారం చేస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకరికి ఒకరు సపోర్ట్ చేసుకుంటున్నారనీ మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ కి మద్దతు తెలిపాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కవిత ఈడీ విచారణ తరువాత చర్యలు తీసుకోవాల్సింది... కాని ఎందుకు తీసుకోలేదనీ ఆమె ప్రశ్నించారు. మోడీ ఎన్నిసార్లు పీఎం అయినా..ఇక్కడ కేసీఆర్ సీఎంగా ఉన్నారని గుర్తు చేశారు.రైతు బిల్లుల్లోనూ కేసీఆర్ మోడీకి మద్దతు తెలిపారని, బన్సిలాల్ పేట ,సనత్ నగర్ డివిజన్లలో ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ లలో ఇండ్లలో ఎప్పుడు ఎం కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కత్తితో పొడిచిన నొప్పి కంటే పెద్ద నొప్పి

- బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



పోచమ్మ సాక్షిగా చెబుతున్నా కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కత్తితో పొడిచిన నొప్పి కంటే పెద్ద నొప్పి మరొకటి లేదని బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌తో పాటు ఆయన హాజరై ప్రసం గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు అసలు సిసలైన కాంగ్రెస్ వాదులను మోస ం చేసి ప్యారాషూట్ వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 30 సంవ త్సరాలుగా పార్టీనే నమ్ముకుని బతుకుతున్న తమ కుటుంబానికి ద్రోహం చేశారని, ఇంతకన్నా ఎక్కువ తానేమి చెప్పలేనన్నారు. ప్రజలు తెలివైన వారు.. అభివృద్ధి వైపు నిలిచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేం దర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ,అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు.



## అప్పుడప్పుడు కలిసేవారు కావాలా.. అందుబాటులో ఉండేవారు కావాలా..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయా రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందుబాటులో ఉండేవారు కావాలా.. అప్పుడప్పుడు కలిసేవారు కావాలా మీరే చెప్పాలని కాంగ్రెస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయ రెడ్డి నియోజకవర్గం ప్రజలను పారిశుధ్య కార్మికులను అడిగారు. బుధవారం బంజారాహిల్స్ డివిజన్ ఖాజా నగర్ బోలానగర్ పాదయాత్రతో పాటు బీజేఆర్ నగర్,బుడగ జంగాల బస్తీ,మారుతీ నగర్లలో విస్తృత ప్రచారంలో భాగంగా ప్రజలతో మామైకమై మాట్లాడారు ఆమె. కార్పొరేటర్‌గా తాను ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండటం వల్లే తన గెలుపు సులభం అయిందని తనకు ప్రత్యర్థులు ఎవరు లేరని,ప్రజల సంక్షేమం అభివృద్ధి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ప్రజల ఆశీస్సులతో పాటు తన తండ్రి ఆశీర్వాదం మెండుగా ఉందన్నారు. అవే తన గెలుపుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

కార్పొరేటర్‌గా కంటే ఎమ్మెల్యేగా మరింత సేవ చేసే అవకాశం ఉందని తను గెలుపొందిన తర్వాత మరింత ఎక్కువ సేవ చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు. అధికార పార్టీ ఎమ్మెల్యే దానం నాగేందర్ డబ్బులను నమ్ముకుని రాజకీయాలు చేస్తున్నారని తాను మాత్రం ప్రజలకు చేసే సేవనే నమ్ముకుని రాజకీయాలు చేస్తున్నానని తెలిపారు.

## కె.బి.ఆర్ పార్క్ వద్ద వాకర్స్‌ను కలిసిన ఎమ్మెల్యే దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డిలు బుధవారం కేటీఆర్ పార్కుకు వచ్చిన వాకర్స్ అసోసియేషన్ నాయకులతో అలాగే వాకర్సును కలిశారు. అభివృద్ధి పథంలో దేశంలో అగ్రగామిగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర పరిపాలన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి మీ సహకారం అవసరమని ఈ సందర్భంగా దానం కోరారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులు ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి మన్నే గోవర్ధన్ రెడ్డి, ఉద్యమకారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



# అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్‌లో రేడియాలజీ శిక్షణ

- అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ సీఈవో,ఎండీ డాక్టర్ శ్రీనివాస రాజు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ లో రేడియాలజీ శిక్షణ అందించడమే లక్ష్యమని అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ సీఈవో, ఎండీ డాక్టర్ శ్రీనివాస రాజు కలిదిండి తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో బుధ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ (ఏఆర్ఐ) భారతదేశంలో రేడియాలజీ ల్యాండ్‌స్కేప్‌ను మార్చే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ రంగంలో శిక్షణ, నైపుణ్యంలో ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ అధ్యాపకులతో ప్రపంచ స్థాయి రేడియాలజీ విద్యను సరసమైన ధరకు భారతీయ రేడియాలజిస్టుల ఇంటి వద్దకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దేశంలో రేడియాలజీ శిక్షణను అభివద్ధి చేయడంలో తమ నిబద్ధత తిరుగులేనిదన్నారు. రేడి యాలజిస్ట్‌ల నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా రోగి సంరక్షణపై దీని ప్రభావం ఉంటుందన్నారు. ఇది తప్పుడు నిర్ధారణలు, అనవసర మరణాలను తగ్గించగలదన్నారు. మల్టీడిసిప్లినరీ సమావేశంలో రేడియాలజిస్టులు అత్యంత ముఖ్యమైన వ్యక్తులన్నారు. భారత్‌లో అలాంటి మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, రేడియాలజిస్టులకు ప్రత్యేక శిక్షణ, అంతర్జాతీయ అర్హత కరువైందన్నారు. దీనిని గుర్తించిన అపోలో గ్రూప్‌లో భాగమైన ఏఆర్ఐ అకాడమీ భారతీయ రేడియాలజిస్టులకు అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను పరిచయం చేస్తూ గేమ్ ఛేంజర్‌గా ఉద్భవించిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఏఆర్ఐ గ్లోబల్ రేడియాలజీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ సుభాసిస్ చక్రవర్తి మాట్లాడుతూ ఏఆర్ఐ అకాడమీ కింద అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ మార్గదర్శక ప్రయత్నం, పాశ్చాత్య శిక్షణకు సమానంగా అభ్యాస అవకాశాలను సష్టించడంపై దష్టి కేంద్రీకరిం చిందని తెలిపారు. గ్లోబల్ రేడియాలజీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనేది భారతదేశం, విదేశాల్లో రేడియాలజిస్ట్‌ల నైపుణ్యాలు, అవకాశాలను మెరుగుపరచడానికి రూపొందించిన ఒక కార్యక్రమమని చెప్పారు. దేశంలోని రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్స్ క్వాలిఫికేషన్ సెంటర్ ఫెలో ఏఆర్ఐ అకాడమీ, లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ సహకారంతో హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని స్థాపించింది.

దేశంలోని ఎండీ లేదా డీఎన్బీ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కీమ్‌లకు సమాంతరంగా రెండు సంవత్సరాల కోర్సు. భారతీయ రేడియాలజీ పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బోధించడానికి హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎండీ ఆండర్సన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి ప్రపంచ నిపుణులను తీసుకువస్తోంది. యూకేలోని రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్‌ల కోసం విస్తతంగా పనిచేసిన అనుభవం ఉన్న యూకేలోని ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన ప్రొఫెసర్ సుభాసిస్ చక్రవర్తి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ చీఫ్ ప్రొఫెసర్ సంజీవ కాల్వ నేతత్వం వహించనున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నుంచి ఫ్యాకల్టీ భాగస్వామ్యంతో ఉదర రేడియాలజీపై దష్టి సారించే అత్యంత ప్రత్యేకమైన శిక్షణా కార్యక్రమం.

ఎఫ్ఆర్సీఆర్ 2బీ కోర్సు - ఏఆర్ఐ అకాడమీ భారతదేశపు అతిపెద్ద ఎఫ్ఆర్సీఆర్ 2బీ ఆన్‌సైట్ కోర్సును నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఎనిమిది బ్యాచ్‌లు, 350 పైగా భాగస్వాములు ఉన్నారు. మాజీ ఎఫ్ఆర్సీఆర్ పరీక్షా బోర్డు చైర్మెన్, ప్రఖ్యాత యూకే ఫ్యాకల్టీతో సహా గౌరవనీయ నాయకుల మార్గనిర్దేశంతో ఈ రంగంలో ప్రమాణాలను పెంచుతూనే ఉందని తెలిపారు.

హైదరాబాద్ క్యాంపస్‌లోని అపోలో మెడికల్ కాలేజీలో 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ (ఏఆర్ఐ) గురించి అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ (ఏఆర్ఐ) యూఎస్, ప్రపంచవ్యాప్తంగా సీటీ, ఎంఆర్ఐ, పీఈటీ, అల్ట్రాసౌండ్, ప్లెయిన్ ఫిల్మ్‌లు/సీఆర్, మామోగ్రామ్‌లు, పీఈటీ-సీటీ అధ్యయనాలతో సహా అన్ని ప్రధాన పద్ధతులలో రిమోట్ రేడియాలజీ సేవలను అందిస్తుంది.

ఏఆర్ఐ అనేది అపోలో హాస్పిటల్స్ గ్రూప్ (ఆసియాలోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూప్‌లో ఒకటి) స్పెషలిస్ట్ రేడియాలజీ విభాగం. ఇది ఆరోగ్య సంరక్షణలో 40 సంవత్సరాల వారసత్వాన్ని కలిగి ఉంది. టెలిరేడియాలజీలో మా అనుభవంలో ఎస్టీఏటీ రిపోర్టింగ్, హాస్పిటల్, మొబైల్, ఔట్ పేషెంట్ ఇమేజింగ్ సెంటర్‌ల కోసం అధునాతన ఇమేజింగ్ ఎలెక్టివ్ సబ్‌స్పెషాలిటీ రిపోర్టింగ్ ఉన్నాయి. అదనంగా ఏఆర్ఐ, ప్రీ-రీడ్స్, ప్రిలిమ్-రీడ్స్, ఫైనల్ రీడ్‌లు, వెకేషన్ కవరేజ్, ఆఫ్టర్ అవర్స్, ఓవర్ రీడ్‌లు, ఏఆర్అ అకాడమీ అనేది అపోలో రేడియాలజీ ఇంటర్నేషనల్ (ఏఆర్ఐ) రేడియాలజీ శిక్షణ. రేడియాలజిస్టుల భవిష్యత్తు తరాన్ని శక్తివంతం చేయడానికి ఏఆర్ఐ అంకితభావంతో ఉంది. ఏఆర్ఐ అకాడమీ సమగ్ర రేడియాలజీ విద్యను అందిస్తుంది. నివాసితులు, రేడియాలజిస్ట్‌లను అభ్యసిస్తున్న ఇద్దరికీ సేవలు అందిస్తుంది. భారతదేశంలోని ఏకైక పూర్తి స్థాయి రేడియాలజీ అకాడమీగా ఏఆర్ఐ కోరిన ఎఫ్ఆర్సీఆర్ కోర్సులు, మినీ ఫెలోషిప్‌లను అంది స్తుంది. భారతదేశంలోనే ఎఫ్ఆర్సీఆర్ పరీక్షలను నిర్వహిస్తుంది. ఇది యూకే వెలుపల ఉన్న అభ్యర్థులకు మరింత అందుబాటులో ఉంటుంది. ఎన్హెచ్ఎస్, ఆర్సీఆర్, బీఐఆర్, బీఏపీఐవో వంటి సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఏఆర్ఐ వివిధ కోర్సులు, పరీక్షలు, ఫెలోషిప్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తుంది. రేడియాలజీలో వత్తిపరమైన అభివృద్ధికి విశ్వసనీయ వనరుగా మా స్థానాన్ని పటిష్టం చేస్తుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

## కార్మికులకు అండగా కాంగ్రెస్ ఉంటుంది : సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బుధవారం సూపర్ మాక్స్ చెందిన ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్‌మాక్స్ ఉద్యోగులు పున్నారెడ్డితో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హన్మంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అనేక కంపెనీలు మూతపడి ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు.

## పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి



### కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పనిచేసే నాయకుడికి పట్టం కడితే అభివృద్ధి అవలీలగా జరుగుతుందని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ , గిరినగర్, పంచశీలకాలనీ ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను గడప గడపకూ పంచుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ. వివేకానంద్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూసుకోవడానికి రాష్ట్ర ప్రజలు కంకణ బద్ధులై ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతమందికి 'డబుల్' ఇండ్లు ఇచ్చారో ఎమ్మెల్యే చెప్పాలి



### ధరణి పేరుతో దోపిడీ

### కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్, శ్రీ శ్రీనగర్, రాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతాలలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు, సీపీఐ నాయకులు కృష్ణ బాలచంద్రం, చారి, శ్రీనివాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధి లోని అన్ని కాలనీల్లో సమస్యలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కర్ణాటకలో సోనియాగాంధీ ఇచ్చిన గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. ఏరోజైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, సీఎం వచ్చి పేదల జీవన విధానం చూశారా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు లేక, పెన్షన్స్ రాక, రేషన్ లేక, డబుల్ బెడ్ రూమ్‌లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కేసీఆర్ ధరణి పేరుతో దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు, ప్రసన్న కుమార్, మహిళా అధ్యక్షురాలు రేణుక, యూత్ అధ్యక్షులు భరత్, నరేష్, నవ్య, ఎలీషా ఉన్నారు.

## కృష్ణారావుకు మద్దతుగా మార్వాడీ సంఘం తీర్మానం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మూసాపేట్ డివిజన్ కబీర్ నగర్‌కు చెందిన 50 మంది యువత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మాజీ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాధవరం కృష్ణారావు గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. మూసాపేట్‌లోని మార్వాడీ సంఘం వారు మాధవరం కృష్ణారావుకు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు ఇవ్వాలి

### కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని యాప్రాల్ రిజిస్ట్రేషన్ కాలనీ, డీబీఆర్, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, ఆలం విల్లా, తులసి గార్డెన్‌లో ఇంటి ఇంటికీ వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ పథకాలను గుర్తించి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షే మ పథకాలు చేపడతామని చెప్పారు. ఈ కార్య క్రమంలో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెలికాం కాలనీలో కార్పొరేటర్ ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వెంకటాపురం డివిజన్ పరిధిలోని టెలికాం కాలనీలో బుధవారం కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలోని అన్ని డివిజన్‌లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాయ్ వాలా అవతారంలో కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి గ్రామంలో గల యాదవ బస్తీ, కుమ్మరి బస్తీలలో కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరుతూ కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. చాయ్ దుకాణంలో చాయ్ తయారు చేశారు.

## మైనార్టీల అభ్యున్నతికి పని చేసిన పార్టీ బీఆర్ఎస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



మైనారిటీల అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే అభ్యర్థి కెపి.వివేకానంద్‌లు అన్నారు. బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ మహబూబ్ అలీతో పాటు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడ్డాక మైనార్టీల విద్యాబోధన, అభ్యున్నతి కోసం మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలల సంఖ్య పెంచామన్నారు. కేసీఆర్ మైనారిటీల పక్షపాతి అన్నారు. కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు.

## నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే

నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఓరియంటేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెల్ల రైట్ సిస్టమ్స్ వ్యవస్థాపకురాలు శ్రీమతి సృజన రఘుపాత్రుని హాజరై తమ జీవితంలో అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి విద్యార్థి తాము అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఇష్టంతో చదవాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి విద్యా వ్యాపార వేత్తలుగా మారతారని తెలిపారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్‌రెడ్డి మాట్లాడుతూ విద్య జీవితంలో కీలకమైందని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటే ప్రయోజకులు అవుతారని తెలిపారు. నూతన విద్యా విధానంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటే జీవితంలో అద్భుతాలు సాధించ్చన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. లోకనాథం మాట్లాడుతూ తమ కళాశాలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జే. త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్. లోకనాథం, ఎంబీఏ విభాగాధిపతి డా.ప్రమోద హెూలీ స్టార్ వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .

## జల్దా బాలమణి వెంకటేశం సేవలు మరువలేనివి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కీర్తిశేషులు జల్దా బాలమణివెంకటేశం చేసిన సేవలు మరిచిపోలేనివని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరకాలం నిలచిపోతుందని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం డివిజన్ పరిధి గాంధీనగర్‌లో స్వర్గీయ బాలమణివెంకటేశం నివాసంలో లో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి ఆయన హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా గాంధీనగర్ పరిసర గ్రామాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ఆమె మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ జయరామ్, నాయకులు ఎండి.ఖాజామియా, జల్దా లక్ష్మీనాథ్, అబ్దుల్ ఖాదర్,చింతయ్య, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కుత్బుల్లాపూర్ కాపు సంఘం నాయకులు

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో బుధవారం కుత్బుల్లాపూర్ కాపు సంఘం నాయకులు విల్లా మూర్తి ఆధ్వర్యంలో 50 మంది ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకతీతంగా అభివృద్ధే జెండాగా పాలనను కొనసాగిస్తున్న గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలోని బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే కేపీ వివేకానందతోనే సాధ్యమని విశ్వసిస్తూ మా పూర్తి మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వివేకానంద కేనన్నారు. బీఆర్ఎస్ పార్టీలో పుష్పాల అర్జునరావు, వెంకట్, తోట రాధా మోహన్,



పల్లి శెట్టి శ్రీనివాసు, పి నాగరాజు, పి కనకరాజు, ఎస్ మాధవ్, సయ్యద్ అలీక్, వికాస్, సుజిత్ కుమార్, పులీసా, రౌతు గౌరీ శంకర్, రౌతు మణికంఠ, బి సుధీర్, జి పవన్, ఎం తిరుపతి, పి. ఫణి కుమార్, టీ. చిన్న, సీహెచ్. రాములతో పాటు 50 మంది పార్టీలో చేశారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి



**నవతెలంగాణ- దుండిగల్**

తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపొవద్దని ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ 15వ వార్డు గాయత్రి మిడోస్ కాలనీలో బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలకు మోసపొకుండా కళ్ళ ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి మరో మారు బిఆర్ఎస్ పార్టీని నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీజేపీ ర్యాలీ

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- బీజేపీలో చేరిన కుత్బుల్లాపూర్ కాపు సేవా సమితి నాయకులు



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

కుత్బుల్లాపూర్ కోటపై బీజేపీ జెండా ఎగరేస్తామని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కూనా శ్రీశైలం గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం గాజుల రామారం డివిజన్‌లోని బీజేపీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ కాపు సేవా సమితి సభ్యులు బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు చింతల్ షా థియేటర్ నుండి కల్పనా సొసైటీ వరకు కాపు సేవా సమితి సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని కట్టుబడి పెద్ద ఎత్తున కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కల్పన సొసైటీలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ జైత్రయాత్ర కుత్బుల్లాపూర్ నుండి ప్రారంభమవుతుందని, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బీజేపీకి కొండంత బలమయ్యాడన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలతో నడిచే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణలో ఓసీలుగా ఉన్న 26 కులాలను బీసీలుగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉందని అనేక సర్వేలు తెలుపుతున్నాయన్నారు. ప్రజల ఆశీస్సులతో బీజేపీ, జనసేన కార్యకర్తల అండదండలతో ఈ ఎన్నికల్లో తాను 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలుసున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపు సేవాసమితి అధ్యక్షులు దుర్గారావు , సత్యనారాయణ , శివ , యేసు బాబు , గొట్టి రమణ , పుప్పాల మధు, రామచంద్ర రావు , సూర్యచంద్రరావు , సత్యనారాయణ , కాపు సేవాసమితి నాయకులు గణేష్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపు కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**నవ తెలంగాణ-దుండిగల్**

బీఆర్ఎస్ గెలుపును ఆకాంక్షిస్తూ చర్చి గాగిల్లాపూర్ లోని సెయింట్ ఇగ్నటి నేషన్ చర్చిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు , ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద బుధవారం ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, జోష్న సుధాకర్ రెడ్డి, దుండిగల్ మున్సి పాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు జయరాజ్ రెడ్డి, బాల్ రెడ్డి, రంజిత్ రెడ్డి, మధు రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో మంత్రి కేటిఆర్ రోడ్ షో

**నవతెలంగాణ-కూకట్ పల్లి**



16న గురువారం సాయంత్రం 4 గంటలకు కూకట్‌పల్లి నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్ రోడ్ షో ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థి మాధవరం కృష్ణారావు సాధారణ ఎన్నికల ప్రచారం ఉందని తెలిపారు. ఈ రోడ్ షో లో భాగంగా ముందుగా నియోజకవర్గ పరిధిలోని పర్వత్ నగర్, వివేకానంద నగర్ విగ్రహం నుండి ఖుబా మజీద్ చౌరస్తా జేజే రోడ్డు వద్ద మీటింగ్ నిర్వహించబడుతుందని, సాయంత్రం 5 గంటలకు మూసాపేట్ లోని చిత్తారమ్మ టెంపుల్ వద్ద మీటింగ్ , 5.30 గంటలకు 4 వ ఫేస్ టెంపుల్ బస్టాప్ వద్ద మీటింగ్, 6.30 గంటలకు బాలా నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి శోభన చౌరస్తా వరకు నిర్వహించే రోడ్ షో అనంతరం మంత్రి శోభన చౌరస్తా వద్ద మీటింగ్ అనంతరం మంత్రి కేటిఆర్ రోడ్ షో ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేయాలనీ కూకట్ పల్లి సమన్వయ కర్త సతీష్ ఆరోరా కోరారు.

## బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యం

### ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమని మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపి. వివేకానంద్ లు అన్నారు. బుధవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాపు సంఘం గాజులరామారం డివిజన్ మహిళా కార్యదర్శి కే. దుర్గ ఆధ్వర్యంలో 50 మంది మహిళలు వారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో సెట్విన్ సెంటర్ల ద్వారా మహిళ స్వయం ఉపాధి, పాలనలో పురుషులకు సమానంగా సీట్లు కేటాయిస్తూ రాజ్యాధికారం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీయే నన్నారు. మహిళల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి కెపి. వివేకానందును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకునేలా పార్టీలో నూతనంగా చేరుతున్న మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో శైలజ, రాధ, దుర్గా, రంజిత, సుజాత, లక్ష్మి, మంగతాయారు, రామలక్ష్మి, భ్రమరాంబ, జ్యోతి, కాంచన, మాధవి లు ఉన్నారు.

## మీ అందరికీ అందుబాటులో ఉంటా...

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**



మీ అందరికీ అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సామాజికంగా రాజకీయంగా సేవలందిస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి హెచ్ఎంటి కాలనీలోని గ్రౌండ్స్ లో వాకర్స్ ను బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి అరాచకాలతో పాలిస్తారని సుస్థిర పాలన బీజేపీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కుత్బుల్లాపూర్‌లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కుత్బుల్లాపూర్ లో మీరే ప్రత్యామ్నాయం అని భరోసా ఇచ్చారు. అనంతరం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కు అయ్యప్ప స్వాములు ఆశీస్సులు అందజేశారు.

## కౌసల్య కాలనీలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



**నవతెలంగాణ-దుండిగల్**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి ఎమ్మెల్యే ఎన్నికల ఇంచార్జీలు, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా 17వ డివిజన్ కౌసల్య కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్‌తో కలిసి బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,మహిళా అధ్యక్షులు సుజాత బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

**నవతెలంగాణ-మల్కాజిగిరి**

ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్.జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ చెందిన పలువురు బీజేపీ నేతలు స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి జితేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాము యాదవ్, సిద్ధిరాములు, పివి సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, మడపాటి వీరేశం బైరు అనిల్ జనార్ధన్ నాలికవి శ్రీనివాస్, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# నేడు మేడ్చల్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాక

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మేడ్చల్ పట్టణంలో నిర్వహించే కార్నార్ మీటింగ్‌కు టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

- ఐదేండ్లు సేవ చేస్తా
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్
- మూడుచింతలపల్లి మండలంలో ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-శామీర్‌పేట

తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని, ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజలకు ఐదేండ్లు సేవ చేస్తానని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజలను అభ్యర్థించారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండలంలో కొల్తూరు, పోతారం, అనంతారం, నారాయణపూర్, గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్తు చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలతో కలిసి గడపగడకూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కేసీఆర్‌కు రెండుసార్లు అవకాశమిస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని పేర్కొన్నారు. మరోసారి గెలిపిస్తే తెలంగాణను అమ్ముకుంటాడని ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ప్రధాన కార్యదర్శి కిసరి నర్సింలు ముదిరాజ్, ఎంపీటీసీ హనుమంతరెడ్డి, అఖిలేష్‌రెడ్డి, సర్పంచ్ శిల్పా యాదగిరి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్, నాయకులు మహేందర్‌రెడ్డి, బండి జగన్నాథం, విష్ణు గౌడ్, వంగ లక్ష్మారెడ్డి, శ్యామల, రవీందర్ రెడ్డి, హీరాలాల్, జైపాల్ రెడ్డి, వీరేశం గుప్తా, భూపాల్‌రెడ్డి, నర్సారెడ్డి, బాబూరావు, భానుచందర్, లక్ష్మణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అలియబాద్‌లో కాంగ్రెస్ నాయకులు గాదే వెంకటేష్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-శామీర్‌పేట

గరీబొల్లను ఆదుకుని, అక్కున చేర్చుకునే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదే వెంకటేష్ అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియబాద్ గ్రామంలో గడపగడకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆరు గ్యారంటీ లను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నేతలు మెడి మల్లేష్, రాంరెడ్డి, ఈశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలి



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ వజ్రేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం బోడుప్పల్ 7వ డివిజన్ ఇన్ చార్జి ఫకీర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ కాలనీకి చెందిన ప్రతినిధులు అశోక్ రెడ్డి, రమేశ్ బాబు, మల్లప్ప, మహేందర్‌రెడ్డి, డాక్టర్ కృష్ణయ్య, సుందర రాంరెడ్డి, నరహరి, పద్మనాభయ్య, విశ్వనాథ్. భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఫృథ్వీరాజ్, నరసయ్య, ఈశ్వరప్ప లు సాయి మారుతీనగర్‌కు చెందిన నరసింహ, సుబ్బారెడ్డి, యాదగిరి, రాంబాబులతో పాటు పలువురు కాలనీ ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోటకూర లక్ష్మీ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని మంత్రి మల్లారెడ్డికి గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేసి వజ్రేశ్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బోడుప్పల్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, కల్యాణ్ కుమార్, నాయకులు వెంకటేశ్ గుప్తా, శారద కిషన్ చారి, ఆంజనేయనగర్ కాలనీ అధ్యక్షులు ఫణికిశోర్‌రెడ్డి, ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, నరసయ్య, కొండల్ రెడ్డి, శ్రీధర్. రాజిరెడ్డి, మాల్యాద్రి, అశోక్ తదితరులున్నారు.

### 19వ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో బొమ్మకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తోటకూర వజ్రేశ్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింగరావు గుప్తా, అనిల్‌కుమార్, ఇస్మాయిల్, హనుమంతరావు, సత్యనారాయణ, సునిల్, కిరణ్ కుమార్, నారాయణ రెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధితో అక్షిత మృతి



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ సంతోష్ నగర్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ గౌడ్ కూతురు అక్షిత డెంగ్యూ వ్యాధితో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుంటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట సుధాకర్ గౌడ్, అక్షిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# జోరుగా బండారి లక్ష్మారెడ్డి గడప గడపకూ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం దూసుకుపోతున్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ, మల్లికార్జున నగర్ కాలనీ, బ్యాంక్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడప గడపకూ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం పలువురు సుభాష్ నగర్ కాలనీ వాసులు నాగ గోపాలకృష్ణ, బోనగిరి వెంకటేష్, పరమేష్, కళ్యాణ్, నరేష్, వాసు,రామాచారి, భరత్ కుమార్, గంగాధర్ రావు, బాలకృష్ణ, వీరారాఘవులు, మీరా, వెంకటమ్మ, సత్తమ్మ, కాలనీ సభ్యులు పార్టీలో చేరారు. వారికి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో భాగంగా బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో మేనిఫెస్టో కరపత్రాలను అందిస్తూ మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ ఎక్స్టెన్షన్, వేంకటేశ్వరనగర్, హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 కాలనీలలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గల్లీ గల్లీ తిరిగిన బండారికి మహిళలకు కుంకుమతో విజయ తిలకం దిద్ది హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని కోరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్ లాంటి పథకాలు అందుతున్నాయని చెప్పారు. బండారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, కార్యకర్తలు ఉన్నారు.

# బండారి లక్ష్మారెడ్డికి కురుమ సంఘం మద్దతు



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డ కురుమ సంఘం సభ్యులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపారు. బుధవారం కురుమ సంఘం అధ్యక్షుడు గోరిగ ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. వారిని సంఘం సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో తాము సంతోషంగా ఉన్నామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తమ మద్దతు ప్రకటించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కురుమలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కులవృత్తులకు చేయూతను అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గొరిగ రమేష్, బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ గోపు సదానంద్, మేకల భాస్కర్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు వెంకటేష్, ఆలయం ఉపాధ్యక్షులు బాలకృష్ణ, హమాలి శ్రీనివాస్, రఘు, గొరిగ ఐలేష్, కొండ్ర హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం నవంబర్ 16, 2023 www.navatelangana.com



## కాంగ్రెస్‌లో చేరిన 100 మంది యువకులు



నవతెలంగాణ-బోడుప్పల్

యువతకు అనేక ప్రలోభాలు చూపించి బీజేపీ నాయకులు బీజేపీలో చేర్చుకున్నారని, ఆ యువత నిజం తెలుసుకొని మళ్లీ కాంగ్రెస్‌లో చేరడంపై కాంగ్రెస్ పట్ల యువతకు ఉన్న నిబద్ధతను తెలుపుతుందని బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని కళానగర్‌లో కొంత మంది యువతను బీజేపీ నాయకులు అనేక ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి కలుపుకున్నారని తెలిపారు. యువత తెల్లారేసరికి నిజం తెలుసుకుని మరలా కాంగ్రెస్ పార్టీలో చేరిన్నట్లు చెప్పారు. ఈ ఎన్నికలలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. కళానగర్ సీనియర్ నాయకులు తూర్పాటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 100 మంది కాగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో భిక్షపతి, శ్రీశైలం,కె. అర్జున్, వి.కుమార్,కళ్లెం మల్లేష్, మహేష్ (చెమ్మక్), సీతారామ్, అంజి, అంజి, చిన్నఅంజి, ధర్మ, జనార్దన్, సదుల శివకుమార్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బొమ్మకు కల్యాణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నవీన్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## 'సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత' అంశంపై సెమినార్



నవతెలంగాణ-కాప్రా

బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సాయి సుధీర్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ ఆవరణలో "సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత"అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టీ. రమేష్ హాజరై మాట్లాడారు. భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకతను నాటి ప్రధాని పట్టుదలతో ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఆనాటి పునాదులే నేడు అంతరిక్షంలో దూసుకు వెళ్లే స్థితికి చేరామని చెప్పారు. దేశంలో స్వావలంబన దిశగా తీసుకువెళ్లేందుకు పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు కృషి చేసి ఇక్కడ ఈసీఐఎల్‌ను నిర్మాణంలో ఆయన పట్టుదల ఎంతో శ్లాఘనీయమని చెప్పారు. సైన్స్ రంగంలో స్వాతంత్రానికి పూర్వం సీవీ.రామన్ నోబెల్ బహుమతిని తెచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక నేటికీ సైన్స్ రంగంలో బహుమతి రాలేదని పేర్కొన్నారు. నేటి మతాలు ఆలోచనలు ప్రశ్నించటాన్ని కాకుండా నమ్మకాల మీదనే ఉంటున్నాయని తెలిపారు. కాళ్లకు నల్ల దారాలు కట్టుకోవడం, ఆవు పేడ, మూత్రంతో అన్ని రోగాలు పోతాయని చాలా హానికర ధోరణులు సృష్టిస్తున్నారని చెప్పారు. మేరీ క్యూరీ జగదీష్ చంద్రబోస్, హ్యాకింగ్ లాంటి వారి జీవిత చరిత్రలు తెలుసుకోవాలని చెప్పారు. ఏమైనా మూఢనమ్మకాలను వీడి సైంటిఫిక్ టెంపర్ తో జీవించాలని కోరారు. నాగయ్య మాట్లాడుతూ.. జవహర్లాల్ నెహ్రూ ఉన్నత చదువులు చదివి జైలు జీవితం అనుభవించి స్వాతంత్ర పోరాటంలోనూ తర్వాత దేశ నిర్మాణంలోనూ కృషి చేశారని చెప్పారు. లెక్చరర్ గిరిజ వందన సమర్పణ చేశారు. అంతకుముందు ప్రారంభ సూచికగా దేశభక్తి గీతం స్ఫూర్తి గ్రూపు నాయకులు రుక్కయ్య ఆలపించారు. ఈ సెమినార్‌కు కే.కే ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు స్ఫూర్తి లక్ష్యాలను చేసే పనిని వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి సుధీర్ కాలేజీ సైన్స్ విద్యార్థులు , జయ ప్రకాష్ గారు, కోమటి రవి, గోవిందరావు, జయరాజ్, శివరామకృష్ణ, రాజమల్లు, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, తులసి రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

## పనికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం దొనికల మల్లేష్, భార్య, కుమారుడితో కలిసి జమ్మిగడ్డలోని భగత్‌నగర్ కాలనీలో నివాసముంటున్నాడు. మల్లేష్(54) దినసరి కూలీగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నెల 12న పని కోసమని బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో మల్లేష్ ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



### చిన్నారికి వ్యాక్సిన్ వేయించుకొస్తానని చెప్పి..



బాలాజీనగర్‌లోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన స్పందన బుధవారం చిన్నారికి వ్యాక్సిన్ వేయించుకొస్తానని చెప్పి బటయకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. స్పందన (28) ఆచూకి కోసం చుట్టుప్రక్కల వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

### మరో ఘటనలో మతిస్థిమితం లేని వ్యక్తి..

జవహర్‌నగర్‌లోని గిరిప్రసాద్ నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణ అలియాస్ రాజు(25) ఇంటి నుంచి బటయకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. లక్ష్మీనారాయణ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అప్రమత్తతోనే ఊపిరితిత్తులు సురక్షితం

**-నిమ్స్ హాస్పిటల్ పల్మనాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ పరంజ్యోతి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

అప్రమత్తంగా ఉంటేనే ఊపిరితిత్తులను సురక్షితంగా ఉంచుకునేందుకు అవకాశం ఉంటుందని నిమ్స్ హాస్పిటల్ పల్మనాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ పరంజ్యోతి అన్నారు. అంతర్జాతీయ క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడి) దినోత్సవం సందర్భంగా బుధవారం ఆస్పత్రిని లోని అత్యవసర విభాగం ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గాలి కాలుష్యం, దుమ్ము, ధూళి, కారణంగా ఎంతో మంది ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న



ట్టు చెప్పారు. గతంలో వద్ధుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటే.. ఇప్పుడు 35-40 ఏండ్ల వారిలో కూడా పెరుగుతోందని తెలిపారు. ఈ సమస్య ఉన్న ప్రతి 100 మందిలో 30 శాతం మందిలో తీవ్రత ఎక్కువగా ఉనదన్నారు. నివారణ కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలుష్య వాతావరణాకి దూరంగా ఉండటంతో స్వచ్ఛమైన గాలిని తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధికి దూరంగా ఉండొచ్చని సూచించారు. స్మోకింగ్ మానేయడం ద్వారా ఈ వ్యాధి పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉందని, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, కలుషిత వాయువులకు దూరంగా ఉండటం, అవి శరీరంలోకి ప్రవేశించటం ముక్కుకు మాస్క్ కట్టుకోవటం వంటి జాగ్రత్తలు తీసుకోవడంతో నియంత్రించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీన్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, అసోసియేటెడీన్ డాక్టర్ సాయి బాబా, ప్రొఫెసర్ పద్మజ, సీనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్‌మెట్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు




నవతెలంగాణ- నేరేడ్‌మెట్

నేరేడుమెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో "సదర్ ఉత్సవాలు" ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో దున్నపోతుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ప్రతి సంవత్సరం మాదరిగానే దీపావళి పండుగ మరుస టి రోజున సదర్ సమ్మేళ నం ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వ హించారు. యాదవు లు తమ తమ దున్న పోతులను అందం గా అలంకరించి తీసుకుని వచ్చారు. ముస్తాబు చేసిన దున్నపోతులకు దీప కాంతులతో హారతి నిచ్చి బాజా భజంత్రీలు తో ఆడుకుంటూ తోడ్కొని వచ్చారు. 1946 లో యాదవులు ఐక్యంగా ఉండాలని యాదవ కుటుంబ సభ్యులు ఒక చోట కలిసి పెద్దలకు చిన్న వాళ్ల మర్యాద ఇచ్చి పెద్దల ఆశీర్వాదం తీసు కునే విధాంగా యాదవుల ఆత్మీయ సమ్మేళనం యాదవులు అలై బలై తీసుకుని తమ కుల దైవం శ్రీ కృష్ణుడిని పూజించి యాదవ కుటుంబ సభ్యులకు శ్రీ కృష్ణుడి ఆశీస్సులు ఉండాలని సలంద్రి మల్లయ్య యాదవ్ నారాయణ్ గూడ చౌరస్తా లో సదర్ సమ్మేళనం ఏర్పాటు చేశారు.నాటి నుంచి సదర్ వేడుకలను యాదవులు నగరంలో పలు ప్రాంతాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు. నేరేడ్ మెట్ యాదవ సంఘం యువ నాయకు లు గజ్జి ప్రవీణ్ యాదవ్, వొంగూర్ సర్వేశ్ యాదవ్, కసర బోయిన రవికుమార్ యాదవ్, ఆలూరిశ్రీనివాస్ యాదవ్, ఆకుల శ్రీనివాస్ యాదవ్, గుండె బోయిన గిరి యాదవ్, చెట్టి వెంకటే ష్ యాదవ్ అధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మంలో యాదవ కుల పెద్దలు మండలి రాధాకృష్ణ యాదవ్, ఆకుల బాలేష్ యాదవ్, పూలపల్లి సుందర్ యాదవ్, గుండె బోయిన శ్రీనివాస్ యాద వ్, కుట్టి శ్రీను యాదవ్, పర్ష( కావలి) ఈశ్వర్ యాదవ్, పోనగంటి పర్మెష్ యాదవ్, పోన గంటి హరి కృష్ణ యాదవ్, పర్ష ( కావలి) శ్రీను యాద వ్, పర్ష ( కావలి) శ్రీశైలం యా దవ్, జెనిగే అశోక్ యాదవ్, తాళ్ళ గోపాల్ కృష్ణ యాదవ్, మాజి కౌన్సిలర్ మధులేటి యాదవ్, ముంత బాబు యాదవ్, ముంత రమేశ్ యాదవ్, ఆవర్ల మోహన్ యా దవ్, బండారి శ్రీనివాస్ యాదవ్, బండారి పెంట య్య యాదవ్ తో పాటు యాదవ సోదరులు, మహిళలు, కుటుంబ సభ్యులు సదర్ వేడుకను నిర్వహించారు.

# గ్రంథాలయం విజ్ఞాన వికాసానికి ఒక భాండాగారం

నవతెలంగాణ-దుండిగల్

బాలల విజ్ఞానానికి, వికాసానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ విభాగ ఎ.సి.పి. సి.హెచ్. ఎస్.వి.కృష్ణ తెలిపారు. జాతీయ గంథాలయాల వారోత్సవాల సందర్భంగా కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ సుందరయ్య భవన్ లోని సావిత్రి బాయి పూలే గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసిపి ఎస్ వి ఎస్ వి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల తెలుగు కథా పఠనాన్ని కొనియాడారు. బట్టీ పట్టే చదువులను విడనాడి సృజనాత్మకత, కాన్సెప్ట్‌తో కూడిన విధానాన్ని పాటించాలన్నారు. కార్యక్రమ సమన్వయకర్త



వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ.. పుస్తకాలు మేధాశక్తికి సంపద అన్నారు. పిల్లలు పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సముపార్జించాలని సూచించారు. గ్రంథాలయాలు జాతి సంపద, వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. గ్రంథాలయ కమిటీ కన్వీనర్ అచ్యుతరామయ్య మాట్లాడుతూ సుందరయ్య భవన్ లైబ్రరీలోని వివిధ రంగాల పుస్తకాలను పరిసర ప్రాంత పాఠకులు ఉపయోగించుకోవాలన్నారు. సుందరయ్య భవన్ కన్వీనర్ మల్లయ్యాచారి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భవనం కేంద్రంగా చేపడుతున్న అనేక కార్యక్రమా లను ఉపయోగించుకోవాలని కోరారు. శ్రీ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకురాలు, కవయిత్రి సుధా కొలచన కృషి, పట్టుదలతో పిల్లలు తమ గమ్యాలను చేరుకోవాలన్నారు. అమె స్వీయ సంపాదకీయం లో యనమండ్ర లక్ష్మి రచించిన "భారత వాణి" పొర్ల వేణుగోపాల రావు రచించిన "గోపబాల శతకం" పుస్తకాలను ముఖ్య అతిధిచే అతిధులు, కవులు అరవా రవీంద్రబాబు, ఎమ్.వి. లోకనాథం, కాదంబరి కృష్ణ ప్రసాద్ సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుందరయ్య భవన్ నుండి చెస్ కోచ్ శ్రీనివాస రాజు, లైబ్రరీ ఇన్చార్జ్ జయబాబు, పిన్ టి.వి. శివ , సామాజిక కార్యకర్త రాజేశ్వర రావు ప్రగతి విద్యానికేతన్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# ప్రభుత్వ ఉద్యోగులకు నాయకుల విందు..!

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధులకు పోలింగ్ సిబ్బంది సహకరిస్తారు. ఆ సమయంలో తమ పార్టీకి ఓటు పడేలా చేసేందుకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు మందు, విందుతో సదరు రాజకీయ పార్టీ నాయకుడు తమవంతు ప్రయత్నం చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన మందు పార్టీ విషయంలో అధికార పార్టీకి చెందిన నేతలు ఎంత జాగ్రత్త వహించినా మందు కిక్కులో కొందరు పార్టీ దృశ్యాలను సోషల్ మీడియాలో వైరల్ చేయటంతో ఉపాధ్యాయుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారి వెంటనే స్పందించి ఈ మందు పార్టీలో పాల్గొన్న ఉపాధ్యాయులపై చర్యలతో పాటు వారికి ఎన్నికల అధికారిగా విధులు వేయొద్దని పలువురు ప్రత్యర్థి పార్టీ నాయకులు కోరుతున్నారు.

# అల్మాస్ గూడలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పటోళ్ల కౌశిక్ రెడ్డి స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు.రాష్ట్ర విద్యా శాఖ మంత్రి

పి.సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి,మాజీ సర్పంచ్ ముత్యాల కృష్ణ, నాయకులు కుంచె. నాగేందర్ గౌడ్,చప్పిడి కొండల్ రెడ్డి, రామిడి తూఫాన్ రెడ్డి,మాల్గారి శ్రీపాల్ రెడ్డి,సంరెడ్డి శేఖర్ రెడ్డి, బడంగ్ పేట్ కార్పోరేషన్ సోషల్ మీడియా అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కే.రోహిత్ రెడ్డి,ఎం.ఉపేందర్ రెడ్డి, పి.మురళీ, వై. నర్సింహ రెడ్డి, సి.రాంరెడ్డి, బి.గణేష్, జి.శీను, గోవింద్ రాజ్,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**నవతెలంగాణ-శామీర్‌పేట**

ద్విచక్ర వాహనం స్కిడ్డయి కింద పడగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం యాడారం గ్రామానికి చెందిన చిటుకుల శేఖర్ రెడ్డి(45) మరొక వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై శామీర్ పేట నుండి తుర్కపల్లి వెళుతుండగా మార్గ మధ్యంలో అటవీశాఖ అతిథి గృహం సమీపంలో సమయం అందాజా 4గంటల ముప్పై నిమి షాలకు బైకు స్కిడ్డాయి అదుపుతప్పింది. దాంతో కిందపడగా శేఖర్ రెడ్డి కి తీవ్ర గాయలై రక్త స్రావమై అక్కడికక్కడే మృతిచెందారు. మరో వ్యక్తి జగన్ గుదకు చెందిన రాజన్నగారి బాబుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్ఓ రాజగోపాల్ రెడ్డి తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం నవంబర్ 16, 2023 www.navatelangana.com


## ‘వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి’



**నవతెలంగాణ - వనస్థలిపురం**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి కోరారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఏ కాలనీ సీనియర్ సిటిజన్ భవనంలో కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 50 మంది కాలనీవాసులు బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేయించుకొని..ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనిషికి తగ్గ ఆహారం తీసుకుంటే( తక్కువ) ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయన్నారు. దీనికి తోడు వ్యాయామం, యోగ, మెడిటేషన్‌ను ప్రతిరోజు చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ హయాంలో ఏ టు జెడ్ కుంభకోణాలే..

**• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**నవతెలంగాణ - హయత్ నగర్**

కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ టు జెడ్ వరకు అన్ని కుంభకోణాలే తప్పా..ఎలాంటి ప్రగతి సాధించలేదని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మన్సూరాబాద్ సహారా రోడ్డులోని ఏంఈ రెడ్డి ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత పార్టీ నాయకుల టిక్కెట్లు అమ్ముకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలు ఇక్కడ ఎలా అమలు చేస్తారని, కాంగ్రెసు పార్టీని గుడ్డిగా నమ్మడానికి మేము కర్ణాటక ప్రజలం కాదని అన్నారు. దాదాపు 2000 మంది బలిదానాలు చేసుకోవడం వలనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. దేశ ప్రజల విశ్వాసం పోగొట్టుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ ముఖంతో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తర్వాత సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అందుకోసం ప్రతి ఇంటి గడప గడపకూ వెళ్లి తెలంగాణ సంక్షేమ పథకాలు వివరిస్తున్నామని తెలిపారు. అనంతరం రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను సుధీర్ రెడ్డి పరిష్కరించారని గుర్తు చేశారు. 24 గంటలూ కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాలా.. లేక 3గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా..? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రజలకు కరెంటు కష్టాలు వస్తాయని అన్నారు. నిజామాబాద్ లో చెల్లని రూపాయి హైదరాబాదులో చెల్లుతుందా అని ప్రశ్నించారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి టిక్కెట్లు అమ్ముకుంటూ రేటెంత రెడ్డిగా మారాడని ఎద్దేవా చేశారు. ఇప్పుడు టిక్కెట్లు అమ్ముకునే వ్యక్తి.. రేపు రాష్ట్రాన్ని అమ్మడని నమ్మకం ఏమిటని ప్రశ్నించారు. బలమైన క్యాడర్ లేకపోయినా అత్యాశతో పోటీ చేస్తున్నాడని తెలిపారు. అలాగే బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా చేయడం వలన వారి బంధువులే అతనిపై దాడి చేయడం నిజం కాదా అని అన్నారు. ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరు, మరి ప్రజల ఓట్లు ఎలా వేస్తారని అన్నారు. దొంగలకు, కబ్జాకోరులకు నియోజకవర్గంలో స్థానం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసన మండలి సభ్యులు ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్, పలు విభాగాల చైర్మన్లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇతర పార్టీల వారి మాటలు నమ్మొద్దు

**నవతెలంగాణ - నాగోల్**



ఇతర పార్టీల వారి మాటలు నమ్మకూడదని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్, సెవెన్ హిల్స్, ద్వారక నగర్, డి.పీ.నగర్, సాయి సప్తగిరి కాలనీ, జన ప్రియ ఎంక్లేవ్, శ్రీసాయి నగర్, సాయి రాఘవేంద్ర కాలనీ, కీర్తన ఎంక్లేవ్, మధురనగర్ ఫేస్.1%౨%2,ధనలక్ష్మి నగర్, బృందావన్ కాలనీ, ఆదిత్య నగర్, విజయ గార్డెన్స్, న్యూ అజయ్ నగర్, అయోధ్య నగర్, శివాణి నగర్, శ్రీనివాస కాలనీ, బండ్లగూడ విలేజ్ పార్ట్ కాలనీవాసులు బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సమావేశానికి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిదే అని కొనియాడారు. మా కాలనీలల్లో సుధీర్ రెడ్డి గెలుపుకోసం మేమే ప్రచారం చేస్తామని భరోసా ఇచ్చారు. తర్వాత ఇతర పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలతో మీ ముందుకు వచ్చే పార్టీలను నమ్మి మోసపోకుండా..నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను ఆవగించుకొని, వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకునికి పట్టం కట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే.. తెలంగాణలో మూడోసారి కేసీఆర్ నాయకత్వం ఏర్పడడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, సుర్వీ రాజు గౌడ్, ప్రమీల, మైసయ్య, సీతారాములు, ఈశ్వరయ్య, సతీష్ యాదవ్, కత్తుల రాంబాబు, నరేష్, భాస్కర్ యాదవ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ‘కాంగ్రెస్ హయాంలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధి’

**నవతెలంగాణ - హస్తినాపురం**

కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ.. ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గజ్జెల మధుసూధన్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రణధీర్ రెడ్డి, రఘు మారెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, నాగిరెడ్డి, బిక్షపతి చారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు




**నవతెలంగాణ - ఎల్బీనగర్**

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్‌లో పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు తిలక్ రావు ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డిలు వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పక్షాలకు స్థానం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి కావాలంటే..వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి , తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, రమణ, రాంలింగం, జగదీష్, యశ్వంత్, హేమంత్, శ్రీనివాస్, ప్రమోద్, సీనియర్ నాయకులు మేకల రాజశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, నాయకులు ఆడాల రమేష్, సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ‘అధికారంలోకి రాగానే ‘ఆరు గ్యారెంటీ’లు అమలు’

**నవతెలంగాణ - చైతన్యపురి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి తీరుతామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రామ్) అన్నారు. లక్ష్మీ నగర్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డికి మద్దతుగా బుధవారం లక్ష్మా రెడ్డి సతీ మణి విజయలక్ష్మితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావుతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. బీఆర్ ఎస్ అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సీని యర్ నాయకులు ఏవి రావు, ఆనంద్ కుమార్, నిర్మల పాపిరెడ్డి, సుశీల, రవళి, నాగేశ్వరరావు, సందీప్, నాని, నితిన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు

**నవతెలంగాణ - హయత్ నగర్**

కాంగ్రెస్ పార్టీకి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు ఇస్తున్నట్లు నామినేషన్ విత్ డ్రా చేసుకున్న ఆర్టీసీ సంఘం ఉమ్మడి అభ్యర్థి రాజిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారని, వారి సమస్యలను పరిష్కరించడానికి మేనిఫెస్టోలో సంబంధిత అంశాలను చేరుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట సీపీఐ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-వనస్థలిపురం**

చింతల కుంటలోని వాసవి వారి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ నటులు శ్రీ వి.నాగినీడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పిల్లలు తమ చదువు, భవిష్యత్, నడవడిక లాంటి అనేక అంశాలపై అడిగిన ప్రశ్నలకు ముఖ్య అతిథి వివరణాత్మకమైన జవాబులు ఇచ్చి ప్రోత్సాహపరిచారు. గొర్రెపాటి నరసింహా ప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లలు వైష్ణవి, మేడిని, ధృవ, అపూర్వ, హాస్య, సంప్రీతి, తీర్థ, ఆఫ్రిన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన భువనగిరి జిల్లా సీనియర్ సెషన్స్ జడ్జ్ మురళీ మోహన్ మాట్లాడుతూ అనాథాశ్రమాలలోని పిల్లలకు చేయూత నందించేందుకు కమ్యూనిటీ పిల్లలు ఫుడ్ స్టాల్స్ ద్వారా నిధులు సేకరించడం అనే ఆలోచన చాలా గొప్పది అని అభినందించారు.

# తెలంగాణలో రాక్షస పాలన అంతం కావాలి



- డీకే అరుణ

**నవతెలంగాణ - ఎల్బీనగర్**

తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలని బీజేపీ ఉపాధ్యక్షులు డీకే అరుణ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో వై జంక్షన్‌లో కార్నర్ మీటింగ్ భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీకే అరుణ మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో ప్రజల అభిమానం చూస్తూంటే..అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు తథ్యం అని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన కల్వకుంట్ల కుటుంబాన్ని పారాదోలాలి అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత సీఎం లేడు, దళితులకు 3 ఎకరాలు, అర్హులకు డబల్ ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీ పార్టీ గెలవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అన్నారు. దశబ్దాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ..ఈ రోజు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తుందన్నారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పి, బీజేపీ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బీసీ ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ హస్తినాపురం డివిజన్ మాజీ అధ్యక్షులు భూరం ప్రకాష్ తో పాటు అతని అనుచరులు డీకే అరుణ, సామ రంగారెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సభలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ గౌడ్, కళ్యాం రవీందర్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు నరేష్ యాదవ్, రాజేంద్ర ప్రసాద్, శాంతి మిత్ర, మల్లేష్ గౌడ్, అమరేందర్ రెడ్డి, రాజు గౌడ్ పాల్గొన్నారు.

**సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం**



**నవతెలంగాణ -వనస్థలిపురం**

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు, మహేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, ముత్యాలు, రాజేంద్రప్రసాద్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, వెంకట్రాంరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

**నవతెలంగాణ - వనస్థలిపురం**



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం తన కార్యకర్తలతో కలిసి బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధి కావాలంటే సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బీజేపీ సీనియర్ నాయకులు కొత్త రవీంద్ర గౌడ్, నూతి శ్రీనివాస్, జిక్కిడి ప్రభాకర్ రెడ్డి, తడికమళ్ళ విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ - హయత్ నగర్**

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే..బీజేపీ కార్పొరేటర్లకు తోడు బీజేపీ ఎమ్మెల్యే అవసరం అని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్..డివిజన్ పరిధిలోని పలు కాలనీలల్లో డప్పు కొడుతూ



ప్రచారం చేశారు.

# అందెలకు పెరుగుతున్న ఆదరణ : చెరుకుపల్లి వెంకటరెడ్డి



**నవతెలంగాణ - బడంగ్‌పేట్**

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు వాడవాడలా ఆదరణ పెరుగుతుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 10వ డివిజన్‌లోని రాగన్నగూడ, కుర్మళ్ గూడ, జే.ఎన్.ఎన్.యు. ఆర్.ఎం క్వార్టర్స్‌లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికేతరులేందరికో ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, ఈ సారి స్థానికుడైన శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్ సతీమణి అండాలు, రాష్ట్ర నాయకులు ఏనుగు రామిరెడ్డి, కార్పొరేటర్ సునీత శ్రీకాంత్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ తిరుపతి, సంతోష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు తిరుపతి, మహేందర్, వేములకొండ నరహరి చారి, జిల్లా నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, నాయకులు ఎడ్ల శ్రీశైలం, బి.భాస్కర్, ఏ.ఎల్వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**నవతెలంగాణ - నాగోల్**

నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడ టీఎస్ ఆర్టీసీ డిపోలో బస్సుల ఆపరేషన్లపై అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలుసుకొని వాటిని మెరుగు పరచడం కోసం గురువారం (నేడు) డయల్ యువర్ డీ ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎస్ రమేష్ తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు 99 59 22 40 58 నెంబర్ కు కాల్ చేసి.. బండ్లగూడ డిపో బస్సుల ఆపరేషన్లపై తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

## నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం






**నవతెలంగాణ - సంతోష్ నగర్**

చంపాపేట్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ మీట్ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వేడుకలలో ఏజీఎం హేమంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి బిందు ఏఓ గీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**నవతెలంగాణ - మీర్ పేట్**

మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహ, 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యురాలు వేముల ఎల్లమ్మలు బుధవారం ఆ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తుందనే నమ్మకంతో, కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.



# ఓట్ల కోసమే వస్తున్నారు..ఆలోచించండి..

- బీఆర్ఎస్ మహేశ్వరం అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**నవతెలంగాణ - మీర్ పేట్**

కష్టాల్లో కనిపించని నాయకులు..ఓట్ల కోసం వస్తున్నారు.. ఆలోచించి ఓటు వేయాలని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8, 9, 10, 11 డివిజన్ల నందీహిల్స్ కాలనీలో కార్పొరేటర్ ముద్దా పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మీర్‌పేట్ కాలనీలను బంజారాహిల్స్‌కు ధీటుగా తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాడు వర్షాలు వస్తే.. ఇప్పుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్ లో తిరిగితే, మొకాల్లోతు నీళ్లలో నేను తిరిగానని మంత్రి అన్నారు. కరోనా సమయంలో, కష్టాల్లో కనబడని నేతలు.. నేడు ఓట్ల కోసం వస్తున్నారని, కష్టాల్లో ఆదుకొని అండగా ఉన్న నాయకులకు ఓటు వేస్తారో.. డబ్బు సంచులతో వచ్చిన నేతలకు ఓటు వేస్తారో ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్న నాయకునికి తాండూరులో సీటు అడిగితే, మహేశ్వరంలో ఇచ్చారని.. ఇష్టం లేకున్నా పోటీ చేస్తున్నట్లు చెబుతున్నారని, రేపు ఎన్నికలు అయ్యాక వీళ్ళు కనిపిస్తారా అని ప్రశ్నించారు. చేవేళ్ల, మేడ్చల్‌లో చెల్లని రూపాయి మన మహేశ్వరంలో చెల్లుతుందా అంటూ ప్రజలను అడుగగా.. చెల్లదు అని వారంతా బదులిచ్చారు. కాలనీల సంక్షేమానికి కృషి చేశానని, అందరీ ఆశీర్వాదాలు కావాలన్నారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ. 3 వేలు, రైతు బీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిస్తామన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ. 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు, నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడ పరిధిలోని 11 చెరువులలో రూ.40 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సభలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**'సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందాం'**

**నవతెలంగాణ- బడంగ్‌పేట్**

కారు గుర్తుకు ఓటేసి, మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించు కుందామని పహాడి షరీఫ్ కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పహాడి షరీఫ్ గ్రామంలో బుధవారం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నాసర్ వల్గిలు, గ్రామ ప్రజలతో కలిసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల సంక్షేమానికి పెద్ద



పీట వేశారన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి.. కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాయ మాటలకు మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వివిధ కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**'సబితమ్మ గెలవడం ఖాయం'**

**నవతెలంగాణ - మీర్ పేట్**

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలవడం ఖాయమని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటవత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బుధవారం ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, వేముల నరసింహ, మాజీ ఎంపీటీసీ జోజి, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి



**నవతెలంగాణ - చైతన్యపురి**

తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి అని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్‌టి ఆర్ నగర్ ఫేస్ 1కు చెందిన బీజేపీ, యువ మోర్చా నేతలు బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంత యువ సైనికుల శక్తి బీఆర్ఎస్‌కు ఉందన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1లక్ష 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. మరో 70 వేల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని చెప్పారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అన్న బీజేపీ ప్రభుత్వం..9 ఏళ్లలో 18 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు ఇచ్చింది సున్నా అని అన్నారు. ఇంకా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేస్తుందని ఆరోపించారు. నేడు దేశంలో 45 ఏళ్లలో లేనంత నిరుద్యోగం పెరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాజిద్ , డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి, మురళీధర్ రెడ్డి, అబ్దుల్ రహీం, సతీష్, నరేష్, దినేష్ , కిట్టు గౌడ్, విష్ణు, అర్జున్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.





మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో గడప గడపకూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్, ఉద్యమ కారులు కొంద్ర శ్రీనివాస్, రంగమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

## జీవితంలో లక్ష్యాలను ఏర్పర్చుకొని సాధించాలి



**నవతెలంగాణ - హయత్ నగర్**

విద్యార్థులు జీవితంలో లక్ష్యాలను ఏర్పర్చుకొని, వాటిని సాధించాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం' కార్యక్రమాన్ని బుధవారం హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండి , చదువుపైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, స్మార్ట్ ఫోన్‌లను చెడుకు కాకుండా విజ్ఞానానికి ఉపయోగించాలని, ఆడపిల్లలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతల రాకేష్ భవాని, నక్క శ్రీనివాస్ యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జహీదా బేగం, డాక్టర్ ఉపేంద్ర, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ, డాక్టర్ కె.సురేష్, డాక్టర్ మల్లేశం, సత్యనారాయణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ డీవీ రావు, డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# దాడులకు భయపడేది లేదు : చాడ

**నవతెలంగాణ - హయత్ నగర్**

హయత్ నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి జరిగిన పోలీసుల దాడి తర్వాత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు కదిలారని, కమ్యూనిస్టుల మద్దతుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి జోస్యం చెప్పారు. 'మన కోసం-మధన్న పాదయాత్ర' 8వ రోజు బుధవారం హయత్ నగర్ మథర్ డైరీ నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడి, గడపగడపకూ ప్రచారం చేయాలని సీపీఐ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. ఓడిపోతారనే భయంతో గులాబీ నేతలు అధికార యంత్రాంగాన్ని పావుల్లా వాడుతూ, మద్దతుదారులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేద్దామని అనుకుంటున్నారన్నారు. కానీ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక బబ్బర్ షేర్ అని తెలుసుకోవాలని హితవు పలికారు. సుధీర్ రెడ్డి నీ ఆటలు నా దగ్గర సాగవు అని హెచ్చరించారు. నియోజకవర్గం నుండి గుండాలను, రౌడీలను గచ్చిబౌలికి తరిమేద్దామని అన్నారు. ఎల్బీనగర్లో యువత గంజాయికి అలవాటు పడ్డారని.. వారిని సన్మార్గంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరీపై ఉందన్నారు. జాబ్ క్యాలెండర్ పెట్టి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో నాకు అవకాశం ఇస్తే..ఎక్కువ నిధులు తెచ్చి ఎల్బీనగర్‌ను నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.



13

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# విద్యార్థి దశ నుంచి ఆవిష్కరణలకు అవకాశం



- హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్. రోహిణి
- ఘనంగా 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

**నవతెలంగాణ-సిటీ బ్యూరో**

విద్యార్థి దశ నుంచి ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందనీ , దీనికి తల్లీ దండ్రులు, సైన్స్ ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉండాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్. రోహిణి అన్నారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా బాలల సైన్స్ కాంగ్రెస్‌ని ప్రతి యేటా దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాలో నిర్వహించడానికి ప్రోత్సాహిస్తున్నది. ఇందులో భాగంగా తాజాగా హైదరాబాద్ జిల్లా లో సిస్టర్ నివేదిత అమీర్పేట్ మండల్ లో జిల్లా స్థాయి 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఈవో ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజలను చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శనలను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్ జిల్లాకు చెందిన 45 స్కూళ్ల నుంచి 64 ప్రాజెక్ట్స్ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ప్రదర్శించారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 4 విద్యార్థులకు జిల్లా సైన్స్ అధికారి , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సి ధర్మేందర్ రావ్, సిస్టర్ నివేదిత స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్. టీ లలిత కుమారి చేతులమీదుగా ప్రసంసా పత్రాలు అందుకున్నారు. ఈ ప్రదర్శన లో జ్యూరీ మెంబెర్‌గా సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ కన్సర్వేషన్ స్టడీస్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డైరెక్టర్ చెలమల శ్రీనివాసులు , డాక్టర్ డిపార్ట్మెంట్ అఫ్ ఫిజిక్స్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నాథనియల్ , ప్లేన్టేరీ సొసైటీ అఫ్ ఇండియా డైరెక్టర్ఎన్. రఘునందన్, డిపార్ట్మెంట్ అఫ్ బాటోనీ ప్రొఫెసర్ శైలజ , రిటైర్డ్ డిఎస్ఓ జి. ప్రభాకర్, తెలంగాణ సైన్స్ ఫెయిర్ అకాడమీ సెక్రటరీ గఫుర్ యూనిషా న్యాయ నిర్నేతలుగా వ్యవహరించారు. గౌరవ అతిధులుగా అమీర్పేట్ జోన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ యాదయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ స్కూల్ యాదగిరి, ట్రేస్మా జనరల్ సెక్రటరీ ఎస్ ఎన్ రెడ్డీ , డిప సి రామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ను ఆతిద్యం వహించిన సిస్టర్ నివేదిత స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ లలిత కుమారి , ఆర్‌టిఎన్ హరి హర ప్రసాద్ కరెస్పాండేట్ , చైర్మన్ డా. సుధాకర్ రావ్ , సిస్టర్ నివేదిత స్టాఫ్ మెంబెర్స్ అందరికి జిల్లా సైన్స్ అధికారి సీ. ధర్మేందర్ రావ్ కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి టీఎన్జీవో కేంద్ర సంఘం విజ్ఞప్తి



**నవతెలంగాణ-సిటీ బ్యూరో**

పెండింగ్లో ఉన్నా ఉద్యోగుల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు (ఐఎఎస్) ని బుధవారం టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయన వెంట అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) పర్వతాలు, నాల్గవ తరగతి అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,లక్ష్మణ్ ఉన్నారు. దీనిపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సానుకూలంగా స్పందించడంతో పాటు అతి త్వరలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### వినూత్న రీతిలో

# ఓయూ ఆర్ట్స్ కాలేజీలో అక్షరాభ్యాసం

### గురువులే అర్చకులు, ఆర్ట్స్ కళాశాలయే ఆలయంగా..

**నవ తెలంగాణ-ఓయూ**

ఆర్బిఐలో ప్రధాన ఉద్యోగి, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి బెల్లంకొండ వీరబాబు, స్వప్న దంపతుల ప్రథమ పుత్రికకు దాక్షిణ్య క్యాస్ట్రో ( నోమి ), అక్షరాభ్యాసాన్ని బుధవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆవరణలో నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ పై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ చింత. గణేష్, తెలుగు శాఖ అధ్యక్షులు చింతకింది ఖాసిం, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ప్రో. కొండా నాగేశ్వర్ ఆచార్యుల చేతుల మీదగా అక్షరాభ్యాసం ఆనంద డోలికల మధ్యన జరిగింది. తను చదివిన చారిత్రాత్మక వందేళ్ళ యూనివర్సిటీలోనే తన కూతురి అక్షరాభ్యాసం చేయించడం ఎంతో గర్వంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# యువ నాయకులు ముఠా జై సింహకు ఘన సన్మానం

**నవతెలంగాణ-ముషీరాబాద్**



ముషీరాబాద్ నియోజకవర్గంలో అడిక్ మెట్ డివిజనలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యువ నాయకులు ముఠా జై సింహను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రాజ్, మహేష్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముఠా జై సింహా కార్యకర్తలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి, బొట్టు శ్రీను, రవి యాదవ్, నేత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అందం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

అందం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని సినీ నటులు అన్నారు. జబర్దస్త్ రీతూ చౌదరి, డైరెక్టర్ సందీప్ రాజ్ కలసి స్టైల్స్ హెయిర్, బ్యూటీ అండ్ నెయిల్స్ రెండో బ్రాంచ్‌ను బుధవారం మాదాపూర్‌లోని శ్రీరామనగర్‌లో గల సూర్యవీర్ వన్‌లో లాంఛనంగా ప్రారంభించారు. వీరితో పాటు నగరంలోని అగ్ర ఇన్‌ఫ్లుయెన్సర్‌లు కూడా సందడి చేశారు.

ఈ సందర్భంగా రీతూ మాట్లాడుతూ అందం ఆనందాన్ని ఇవ్వడమే కాదు.. ఆత్మవిశ్వాన్ని కూడా మరింత పెంపొందిస్తుందన్నారు. మారుతున్న ట్రెండ్, రోజు రోజుకూ పెరుగుతున్న అత్యాధునిక, సాంకేతిక పరమైన సౌకర్యాలతో హెయిర్, బ్యూటీ అండ్ నెయిల్స్ వంటివి సామాన్యుల దగ్గర నుంచి ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, సెలబ్రిటీస్ వరకు అందరికీ మక్కువ పెంచుతుందన్నారు. స్టైల్స్ డైరెక్టర్ ఎండీ సింధు కటికె మాట్లాడతూ హెయిర్, బ్యూటీ అండ్ నెయిల్స్ విభాగంలో అత్యాధునిక నెయిల్స్ షేపింగ్, కృత్రిమ నెయిల్స్, ఎక్స్టెన్షన్, ఫేషియల్స్, మెక్‌ఓవర్స్, బ్రైడల్ మేకప్, హైర్ సర్వీసెస్‌తోపాటు ఈ రంగంలో విభిన్న సేవలు అందిస్తున్నామని వివరించారు.

# కాణిపాకం వరసిద్ధి వినాయక, మోపిదేవి సుబ్రమణ్యం స్వామి వారి కల్యాణం



**నవతెలంగాణ-ముషీరాబాద్**

భక్తి టీవీ కోటి దీపోత్సవ మహా కార్యక్రమం రెండో రోజు అశేష జనవాహిని మధ్య మొదలైంది విశేషంగా రెండోరోజు కాణిపాకం వరసిద్ధి వినాయక, మోపిదేవి సుబ్రమణ్యం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అనంతరం మూషిక, మయూర వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగించారు. దీపోత్సవంలో శ్రీ శివానందభారతిస్వామి (చింతామణి మఠం, హొస్పెట) శ్రీ సర్వవిదానంద సరస్వతి స్వామీజీ (ఆర్షవిద్యాగురుకులం, హైదరాబాద్) రాజయోగిని సుధేష్ దీదీజీ (బ్రహ్మకుమారిస్ జర్మని) అనుగ్రహ భాషణం నిర్వహించారు. బ్రహ్మ శ్రీ కాకునురి సూర్య నారాయణ శర్మ విశేష ప్రవచనం తో భక్తులలో భక్తిభావాన్ని వెల్లువెతారు. వేదికపై కాజీపేట శ్రీ శ్వేతార్క గణపతికి మహాభిషేకం, కోటి గరికార్చన భక్తులచే పూజ జరిపించారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి

### తెలంగాణ అడ్వకేట్ జేపీసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి

**నవతెలంగాణ-ముషీరాబాద్**



సంక్షేమ పథకాల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ అడ్వకేట్ జేపీసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి బుధవారం పత్రిక ప్రకటన చేశారు. నీళ్ళు, నిధులు, నియామకాలు మత్రమే కాదు, ఆత్మగౌరవంతో కూడిన అస్తిత్వం, ప్రజాస్వామ్య కోణంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగిన సంక్షేమ పథకాల పలితాలను ఈ పదేళ్ళ పాలన మూల్యాంకనం చేసుకోని, రాష్ట్రంలోని న్యాయ వాదులు, మేథావులు బాధ్యతగల పౌరులు మరోసారి బీఆర్ఎస్ పార్టీని బలపరచాలని కోరారు. జాతీయ పార్టీల ప్రభుత్వాల కంటే రాష్ట్రీయ పార్టీ ప్రభుత్వాలు ప్రజాసంక్షేమ పథకాల అమలులో, నూతన ఒరవడిని కొనసాగిస్తుయన్నారు. అందుకు నిదర్శనమే తెలంగాణ రాష్ట్రమన్నారు.

# హెయిర్ కట్ చేస్తూ వినూత్న ప్రచారం..

**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ ఓ మంగళి సెలూన్ లో హెయిర్ కట్ చేస్తూ వినూత్నంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు .



# బజ్జీలు వేస్తూ ఓటు అడుగుతూ..

**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**



గోషామహల్ నియోజకవర్గంలో మిర్చి బజ్జీలు వేస్తూ ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి సునీత తదితరులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యం

**▶ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**నవతెలంగాణ-కూకట్ పల్లి**

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ కాలని డివిజన్ నుండి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, శుభోదయా కాలనీ, విజయ నగర్ కాలనీ, మాధవి నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ



రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కి శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ, బస్తీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తి వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామ రక్ష

**▶ హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ :**



సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని హైదర్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హెూమ్స్, హెచ్ఎంటీ హిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గాంధీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీ ని అఖండ మెజారిటీతో గెలిపించుకొని అసెంబ్లీ కి పంపిస్తాం ఈ సందర్భంగా నాగార్జున హెూమ్స్, హెచ్ఎంటీ హిల్స్ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పదేళ్లుగా అధికారంలో ఉన్న ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకులు కే.పీ. విశాల్ గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్, వినాయక్ నగర్, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్, భాగ్యలక్ష్మి కాలనీలలో కేపీ విశాల్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అచ్చి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా డివిజన్‌లో సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క రేషన్‌కార్డు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, కొత్త ఫించన్‌లను మంజూరు చేయని బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కావున ఈనెల 30వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి, కొలను హన్మంత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం పెడుతామన్నారు. పూటకో అబద్దాలు చెబుతున్న సీఎం కేసీఆర్‌కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్ర ˜మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, బిజిలి కృష్ణ,గార శ్రీనివాస్,మాద రమేష్, అచ్చిబాబు, శరవయ్య, సంపత్ రెడ్డి,రంగయ్య, బిజిలి శంకర్, మహమ్మద్ రషీద్, శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు 'బీఆర్‌ఎస్'ను గెలిపించాలి

**▶ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**నవ తెలంగాణ- నేరేడ్ మెట్:**

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి మల్కాజిగిరిలో మరోమారు బీఆర్ఎస్ ను గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని ముత్యం రెడ్డి నగర్, నాగి రెడ్డి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్ళి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జార్జ్ శ్రీనివాస్, కాలనీవా సులు సతీష్ కుమార్, ఈశ్వర చారి, రాజేష్, స్థానిక మహిళలు వీణ, కృష్ణవేణి, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లిలో గులాబీ జెండా ఎగరేద్దాం

**▶ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు**

**నవతెలంగాణ-కూకట్ పల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల ఏ. ఎస్ రాజు నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగం గా బుధవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ గెలుపుకై, ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రాలను డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అందజేశారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ,గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, నాయినేనీ చంద్రకాంత్ రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉద్యమకారులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలి

**▶ కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**

**నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ :**

ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం కట్టాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలిపే లక్ష్యంగా కార్పొరేటర్ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అదే విధంగా 6వ ఫేస్ లోమాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, నారాయణరాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి ఫేస్ - 2 , ఎస్ ఎస్ కాలనీలలో కార్పోరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో కేపీ



హెచ్‌బీ డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదˆరి, సురేష్ రెడ్డి, కట్టా నర్సింగరావు, సాయి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**▶ రాందేవ్ రావ్ ఆసుపత్రి చైర్మెన్ జె. విక్రందేవ్ రావు**

**నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ :**

రక్తదానం ప్రాణదానంతో సమానమని రాందేవ్ రావ్ ఆసుపత్రి చైర్మెన్ జె. విక్రందేవ్ రావు అన్నారు. బుధవారం కూకట్ పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రిలో రాందేవ్ రావ్ ఆసుపత్రి , వి కే ఆర్ బ్లడ్ సెంటర్ కలిసి సంయుక్తంగా వికేఆర్ బ్లడ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన వికేఆర్ బ్లడ్ సెంటర్ ను ఆయన తో పాటు వికేఆర్ బ్లడ్ సెంటర్ అధ్యక్షులు వెంకట్, రాందేవ్ రావ్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు జే.మీరా రావు, అపర్ణ రావు , ప్రశాంత్ రెడ్డి, ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కే. కమలాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్న రక్తదానం ఎంతో ఉత్తమమైనది, శ్రేష్టమైనదన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడిన వారమవుతామన్నారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి వైద్య రంగంలో మరో అడుగు ముందుకేశారన్నారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్



యోబు మాట్లాడుతూ వికేఆర్ బ్లడ్ సెంటర్ ఆసుపత్రిలోని నాలుగవ అంతస్తులో సువిశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా సూచించారు. బ్లడ్ సెంటర్‌ను డాక్టర్ సుమన పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి

**▶ కార్పొరేటర్ కొలుకుల జగన్**



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని జగద్గిరి గుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్, జగద్గిరినగర్ ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా దిశగా పయనిస్తుందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్, మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ ముదిరాజ్, సుదగాని మల్లేష్ గౌడ్, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

# కుటిల రాజకీయాలను ఆపండి

- సుధీర్ కుమార్...




**నవతెలంగాణ-బంజారాహిల్స్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో గొంతెత్తిన బీసీ బిడ్డ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్, కాంగ్రెస్ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ఇంటిపై దాడి హేయమైన చర్య అని,ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా, సరైన ప్రొటో కాల్ పాటించకుండా ఆయన నివాసంలో సోదాలు చేయడం ఏంటని మాజీ బోయినపల్లి వ్యవసాయ కమిటీ చైర్మెన్,మహంకాళి ఆలయం ధర్మ కర్త పనిచేసిన సుధీర్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దోబూచులాట ఆపి ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.

# నేడు 'నాంపల్లి' అభ్యర్థులతో సమావేశం

- సాధారణ పరిశీలకులు డా.అహ్మద్ ఇక్బాల్

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

నాంపల్లి నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులతో ఈ నెల16న గురువారం(నేడు( ఉదయం 11 గంటలకు ఆసీఫ్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు నాంపల్లి నియోజకవర్గం సాధారణ పరిశీలకులు డాక్టర్ అహ్మద్ ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.



# కిషన్‌రెడ్డిని కలిసిన విక్రంరెడ్డి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డిని ఆ పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డికి భవిష్యత్ పట్ల పార్టీ పూర్తి అండగా ఉంటుందని బరోసా కల్పిస్తూ మేడ్చల్ నియోజికవర్గంలో పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని సూచించారు.



ఓయూలో అక్షరభ్యాసం

# హబ్సిగూడలో సీనియర్ సిటిజన్స్ సమావేశం




- పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

**నవతెలంగాణ-ఓయూ**

హబ్సిగూడ డివిజన్ మహేశ్వర్ నగర్ కాలనీ కమిటీ హాల్ లో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఠాకూర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు. సిటిజన్ సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సీనియర్ సిటిజన్స్‌కు పెద్ద పీట వేశారన్నారు. ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోవాలని, ప్రతి ఒక సీనియర్ సిటిజన్ ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 60 స్థానాల్లో బరిలోకి.. ఓయూ సాక్షిగా గెలుస్తాం



- విద్యార్థి రాజకీయ పార్టీ అధ్యక్షుడు సునీల్ మెచ్చ

**నవతెలంగాణ-ఓయూ**

రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరం ఏకమై 60 మంది 60 నియోజకవర్గాల్లో పోటీ చేయడం జరుగుతుందని విద్యార్థి రాజకీయ పార్టీ అధ్యక్షుడు సునీల్ మెచ్చ అన్నారు. బుధవారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఏ ఒక్క పార్టీ కూడా సీట్లు ఇవ్వటం లేదని, బీఆర్ఎస్ ని బొంద పెడతాం, కాంగ్రెస్‌ను ఖతం చేస్తామన్నారు. విద్యార్థుల రాజకీయ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి రెండు లక్షల 60 వేల ఉద్యోగాలకు మొదటిగా నోటిఫికేషన్ రిలీజ్ చేసుకుంటాం అని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం ఏ ఒక్క ఇతర పార్టీలు పని చేయాల్సిన అవసరం లేదు.. నిరుద్యోగులైన తామే ఎన్నికల రణరంగంలో వెళ్తున్నాం అన్నారు. అసెంబ్లీ లో అడుగు పెట్టి అమరవీరుల ఆశయాలు సాధించుకుని తీరుతాం అన్నారు. నిరుద్యోగులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా అన్నదాతల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా మలిచేందుకు ఈ విద్యార్థుల రాజకీయ పార్టీ పని చేస్తుందని, తమ పురిటిగడ్డ అయినా ఉస్మానియా గడ్డ మీద ప్రమాణం చేస్తూ తామందరం ఎన్నికల బరిలో నిలుస్తున్నాం అన్నారు. విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ యెచ్చు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్, అనిల్, చౌదరి, సాత్వికరెడ్డి, మిత్ర ,సౌమ్య ,మన్మోహన్ తమ్మెర, సత్య తర్వాత సురేందర్ రెడ్డి, వినయ్, అనికేత్, వినయ్ గౌడ్ ,నందు,తిరుపతి ,ఆదాం,నవీన్ బాబు పాక, మిగిలిన అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు పాల్గొన్నారు.



# ఓయూ జాక్, బహుజన స్టూడెంట్స్ జాక్ ఆధ్వర్యంలో ర్యాలీ

**నవతెలంగాణ-ఓయూ**

సిర్పూర్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై హత్య రాజకీయలను ప్రోత్సహిస్తున్న కొనప్ప బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయాలను ఖండిస్తున్నామని ఓయూ జేఏసీ బహుజన జేఏసీ నేతలు అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలిసి కొనప్ప చేస్తున్న దురాగతాలను తెలంగాణ సమాజం గమనిస్తున్నదని.. సిర్పూర్ ప్రజలు కొనప్పను ఎన్నికల్లో ఓడించాలని ఓయూ జేఏసీ బహుజన జేఏసీ పిలుపు ఇచ్చారు. బుధవారం ఓయూ జాక్, బహుజన జాక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ జాక్ చైర్మెన్ వేల్పుల సంజయ్ మాట్లాడుతూ కోనప్ప కు దమ్ముంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో తలపడాలని అక్కడ బీఎస్పీ కార్యకర్తలను, నాయకులను బెదిరించడం మానుకోవాలన్నారు.కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్ , బీఎస్ ఎఫ్ ఓయూ ప్రెసిడెంట్ అంబేద్కర్, రాజ్ కుమార్, సంతోష్,సత్యం, బాబు జై భీమ్ యూత్ నాయకులు ముకురాల శ్రీహరి ,గోలి నరసింహ సత్యం బీఎస్ఎఫ్ఓయూ ప్రెసిడెంట్ అంబేద్కర్ రాజ్ కుమార్ సంతోష్ సత్యం బాబు జై భీమ్ యూత్ నాయకులు ముకురాల శ్రీహరి గోలి నరసింహ సత్యం, పాల్గొన్నారు.



# ఓయూలో బిర్సా ముండా జయంతి

**నవతెలంగాణ-ఓయూ**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా బుధవారం ఆదివాసి గౌరవ దివస్ ( బిర్స ముండా 149వ జయంతి )ని ఉస్మానియా ఆదివాసి పీజీ విద్యార్థులు, హైదరాబాద్ ఇతర ఆదివాసి విద్యార్థులు ఆదివాసి విద్యార్థి ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వానవాసి కల్యాణ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు యచ్.కె.నాగు, వీకేపీ కార్యాలయ ప్రముఖ్ కుమార స్వామి, హైకోర్ట్ అడ్వకేట్ వీకేపీ హిత రక్ష ప్రముఖ్ సతీష్ కుమార్, టీజీబీ ఎంప్లాయి బర్కత్ పుర ప్రముఖ్ హరి సతీష్ ,శివరామ కృష్ణ, ప్రొఫెసర్ అప్కా నాగేశ్వర్ రావు,ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రో.సి.ఖాసీం, ఆదివాసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయా సాధనకు కృషి

-ముదిరాజ్ చైతన్య వేదిక సమితి.



**నవతెలంగాణ-బంజారాహిల్స్**

మహనీయుల ఆశయ సాధనకు కషి చేయాలనే దఢ నిశ్చయంతో పనిచేయడానికి ముదిరాజ్ చైతన్య వేదిక సమితి కృషి చేస్తుందని శివ ముదిరాజ్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో డా. బాలకష్ణ ముదిరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పి. వెంకటేష్ ముదిరాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మానవతా విలువలు సేవ వాదంతో పనిచేసిన మహనీయుడు డా.బాలకష్ణ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తామని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అగ్ర కులాల వలె బీసీ కుల సంఘాలు అభివద్ధి చెందాలని కషి చేసిన మహనీయులను అన్నారు. వనపర్తి జిల్లాలో వచ్చే మెడికల్ కాలేజీకీ ఆయన పేరు పెట్టాలన్నారు. ప్రభుత్వాలు జయంతి,వర్ధంతి జరపాలని.. అలాగే జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ,ఇషాంత్,ఆంజనేయులు,రఘు,నాగరాజ్,శంకర్ ముదిరాజులు పాల్గొన్నారు.

# అతి వేగం వద్దు... ప్రాణాలు ముద్దు

- గతేడాది నగరంలో 1,031 ప్రమాదాల్లో 112 మంది మృతి
- రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు, కండక్టర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కల్పించిన ఏసీపీ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతి వేగం వద్దని, ప్రాణాలు ముద్దని ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకర్ రాజు తెలిపారు. బుధవారం రాణిగంజ్ బస్‌డిపోలో డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. విధులోవున్న ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తారో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2022లో 3,947 రోడ్డు ప్రమాదాలుకాగా, ఒక్క హైదరాబాద్‌లోనే 1,031 ప్రమాదాలు జరిగాయని తెలిపారు. నగరంలో జరిగి న ప్రమాదాల్లో 112 మంది మృతి చెందగా, 956 మంది గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎస్ఆర్టీటీసీ బస్సులకు సంబంధించిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో 21 మంది పాదచారులతో సహా మొత్తం 41 మంది మరణించారని తెలిపారు. మొత్తం మరణాలలో ఆర్టీసీ బస్సుల ప్రమేయం 13 శాతం ఉందన్నారు. అధిక సంఖ్యలో వాహనదారులు సిగ్నల్ జంపింగ్ చేస్తున్నారని, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. నో పార్కింగ్ స్థలాల్లో వాహనాలు నిలుపుతుండడం ప్రమాద కరమన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ బస్సులపై 3,909 ట్రాఫిక్ చలాన్లు జారీ చేశారని గుర్తు చేశారు. డ్రైవర్ల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కొన్ని సందర్భాలల్లో అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, బాధిత కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకుంటున్నాయన్నారు. వాహనాలు అతి వేగంతో నడపటం, మద్యం సేవించి నడపటం ఎప్పుడు ప్రమాదకరన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది డ్రైవర్లు, కండక్టర్లు ఆర్టీసీ సిబ్బంది, బేగంపేట్ ట్రాఫిక్ శిక్షణా సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటు అనాథలకు అన్నదాన కార్యక్రమం

## అటు ప్రజలకు ఓటు గురించి అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనంలో సంచరిస్తూ నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాత్ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు నిరాశ్రయులు, మతి స్థిమితం కోల్పయి ఆకలితో ఉన్నవారిని గుర్తించి 240వ అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తూ, ప్రజలకు ఓటు హక్కు వినియోగం గురించి ప్లక్ కార్డ్స్ తో ప్రదర్శన నిర్వహించినట్టు స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు నేహా, హరీష్ కుమార్, ఇర్ఫాన్, అరుణ్ కుమార్, సాయికిరణ్, శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వాతావరణం సామాజిక అకృత్యాలకు అడ్డుకట్ట

## సినీ కవి సుద్దాల అశోక్ తేజ





నవతెలంగాణ-కల్చరల్

పిల్లల్లో కళలు సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందిస్తే మంచి సాంస్కృతిక వాతావరణం సమాజంలో నెలకొని యాసిడ్ దాడులు, ఆత్మహత్య లు, హత్యలు వంటి సామాజిక అకృత్యాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రముఖ సినీ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జగతి ఆర్ట్స్ హర్షిత ఫౌండేషన్ నిర్వహణలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్ కల్చరల్ ఫెస్ట్ 2023 బాలల నృత్య సంగీత సందడిగా జరిగింది .సభా కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ బాలలు వెలిగే చంద మామలు అనీ వారిలో ఉన్నత భావాలు కలిగిం చాల్సింది పెద్దలు గురువులు అన్నారు.జవహర్ అంటే నగ అనీ దేశానికి నగ జవహర్ లాల్ నెహ్రూ అని అభివర్ణించారు.దేశానికీ ఆస్తుల్ని సమర్పణ చేసిన మహా పురుషుడు నెహ్రూ ఆదర్శనీయులు అన్నారు.

సంస్థ స్థాపకులు సైదులు స్వాగతం పలికిన సభకు శ్రీ లక్ష్మి అధ్యక్షత వహించారు.యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మి నారాయణ,డాక్టర్ నీలిమ, వెంకట రెడ్డి గుదిబండి,శ్రవణ్ కుమార్, వీ.ఎస్.మూర్తి, కే.వీ.చారి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సేవా రత్న నృత్య రత్న,విద్యారత్న అవార్డ్స్ బహుకరించారు.భూదేవి తెలుగు భాష ఉన్నతి పై పాట, నల్ల నరసింహ సుద్దాల అశోక్ తేజ గీతాలు ఆకట్టుకున్నాయి

# 'సమాజానికి దిశా నిర్దేశనం చేసేది రచయితలే'

## మీడియా అకాడెమీ అధ్యక్షుడు అల్లం నారాయణ

నవతెలంగాణ-కల్చరల్

సమాజంలో మానవాళికి ఆలోచన చైతన్యం కలిగించి దిశానిర్దేశం చేసేది రచయితలే నని మీడియా అకాడెమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్.టీ.అర్ కళా మందిరం లో 2021 సంవత్సరానికి గాను వివిధ సాహితీ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు నగదు ప్రశంసా పత్ర బహికరణ సభ జరిగింది.ముఖ్య అతిథిగా అల్లం నారాయణ పాల్గొని పురస్కారాలు బహూ కరించి మాట్లాడారు.ఆధునిక కాలంలో మానవ భావోద్వేగాలను వ్యక్తం చేసే మాధ్యమం సాహి త్యం అన్నారు. తెలుగు లోవివిధ ప్రక్రియలలో సాహిత్య వ్యాసంగం విసృతంగా కొనసాగు తోందని అన్నారు. అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ పాఠకుల అభిప్రాయాలను న్యాయ నిర్ణేతలు సూచనలు పరిగణలోకి తీసుకొని ఉత్తమ గ్రంథాలఎంపిక జరిగిందని తెలిపారు. తొలుత రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలికిన సభకు విస్తరణ సేవా విభాగం ఇన్‌ఛార్జి రింగు రామ మూర్తి కార్యక్రమ పర్యవేక్షణ చేశారు.

పురస్కార గ్రహీతలు : డాక్టర్ మాడుగుల అనిల్ కుమార్(గిరిజా కళ్యాణం పద్య కవిత) టీ.హరీష్ గౌడ్(ఇన్ బాక్స్ వచన కవిత)ఎం.కామేశ్వర రావు(పాపిష్టి డబ్బు బాల సాహిత్యం) అల్లాడి శ్రీనివాస్(ఎడారి పూలు కథ)అప్పల నాయుడు(బహుళ నవల) కె.పీ. అశోక్ కుమార్(తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం సాహిత్య విమర్శ) అజీజ్ (తుర్భజ్ ఖాన్. నాటకం) స్వర్ణ కిలారి (లిప్త కాలపు స్వప్నం అనువాదం)పవన్ కుమార్(వచన కవిత కరోనాఏలాక్ డౌన్ 360) విజయ భండారు (గనిక రచయిత్రి ఉత్తమ గ్రంధం)




# ఘనంగా సదర్ ఉత్సవాలు











# బీజేపీలో చేరిన శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్,ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నదని మండి పడ్డారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.సీఎం కేసీఆర్ నియంత పాలనకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు.యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ విజయం కోసం కష్టపడి తమ వంతు కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు,పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్,బ్యాంకు డైరెక్టర్ తోట ప్రతాప్,నర్సింగ్,శ్రీశైలం నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.